


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

పోలవరం ప్రాజెక్టును 4 ఏళ్లుగా పట్టించుకోకపోవడంతో నేడు ప్రశ్నార్థకంగా మారింది. జగన్‌రెడ్డికి కమీషన్ల మీద ఉన్న ధ్యాస ప్రాజెక్టు పూర్తిపై లేదు. ప్రాజెక్టును కట్టకపోగా, ఇలా నిర్వీర్యం చేయడాన్ని ఖండిస్తూ... పోలవరంపై జగన్ రెడ్డి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టాలని టీడీపీ అధికారంలోకి రాగానే బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అంకితమవుతాం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## జగన్ బెయిల్ రద్దుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

2

## జగన్‌రెడ్డి కుట్రలో పావుగా ఆర్.కృష్ణయ్య

సీఎంకు కొల్లు బహిరంగ లేఖ

3

## శ్రీకృష్ణదేవరాయ వర్శిటీలో ఉద్రిక్తత...

వివాదంగా మారిన వైఎస్ విగ్రహ ఆవిష్కరణ

4

### బాబు ష్యూరిటీతో

# వైసీపీలో బెంబేలు

### జగన్ శిబిరంలో కలవరాన్ని ఎత్తి చూపిన అచ్చెన్నాయుడు, రామానాయుడు



అమరావతి, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి వస్తున్న ప్రజాధరణ, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రిజిస్ట్రేషన్స్ చేసుకుంటుంటే బులుగు మందకు నిద్ర కరువైందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చె న్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన బుధ వారం పత్రికాప్రకటన విడుదల చేశారు.మొన్నటి వరకు గడపగడపకూ వెళ్లిన వైసీపీ నేతల్ని ప్రజ లు ప్రశ్నలు, నిలదీతలతో ఉక్కపోత పుట్టించారని, కానీ, టీడీపీ నేతల వద్దకు స్వచ్ఛందంగా వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో అసహనంతో పిచ్చిప ట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవాచేశారు. తెలు గుదేశం ప్రభుత్వం వచ్చాక ఏకుటుంబానికి ఏయే పథకాల ద్వారా ఎంత లబ్ది చేకూరుస్తామో చెబు తున్నామని, మహాశక్తి పథకంలో భాగంగా ఆడ బిడ్డ నిధిగా మహిళలకు నెలకు రూ.1500,తల్లికి వందనంతో ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అం దరికీ ఏటా రూ.15వేలు, దీపం పథకంతో ఏటా మూడు సిలిండర్లు ఉచితం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, యువగళం కింద నిరుద్యోగ భృతితో పాటు 20లక్షల ఉద్యోగాలు, రైతులకు అన్నదాత పథకం కింద ఏటా రూ.20వేలు, ఇంటింటికీ మంచినీటి కుళాయి, బీసీలకు రక్షణ చట్టంపై అవగాహన కల్పిస్తుంటే వైసీపీ ముఠాకు ఎందు కంత కోపమని ప్రశ్నించారు. ప్రజలకు చేసే మేళ్ల గురించి చెబుతుంటే ఎందుకు జగన్ రెడ్డికి ఇంత అక్కసు అని అడిగారు. ఇంకెన్నాళ్లు ఇలాంటి తప్పుడు ప్రచారాలతో కాలం నెట్టు కొస్తారని, తెలుగుదేశం పార్టీ నేతలు పార్టీ మేనిఫెస్టోని వివరిస్తూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారే తప్ప.. ఎక్కడా ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించడం లేదని తెలిపారు. కానీ, జగన్‌రెడ్డి ముఠా వాలంటీర్ల ద్వారా కుటుంబంలోని ప్రతి వ్యక్తి వ్యక్తిగత విషయాలు సైతం సేకరిస్తున్నా రని, వారి కుటుంబంలో వివాహేతర సంబం ధాలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకుంటూ వారిని బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం చేస్తున్నా రని పేర్కొన్నారు. ఈ సమాచారం మొత్తాన్ని ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ ద్వారా రామ్ ఇన్ఫోటెక్ కంపెనీకి రూ.270కోట్లు ప్రజల సొమ్ము దోచిపెట్టి మరీ తరలిస్తున్నారని, ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

- మిగతా 2లో..

### మెడికోల కొట్లాట చూశాక

# రాష్ట్రంలో పరిస్థితిపై భయమేస్తోంది

- డ్రగ్స్ కేంద్రాలుగా మెడికల్ కాలేజీలు
- రాష్ట్రంలో తీవ్రంగా గంజాయి సమస్య
- పాలకులు పట్టించుకోరు... ప్రజలే యుద్ధం చేయాలి
- నారా లోకేష్

అమరావతి, చైతన్యరథం: మత్తుకు బానిసైన కొంత మంది మెడికోల హింసాప్రవర్తన చూశాక రాష్ట్రంలో పరిస్థితిపై భయ మేస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలు డ్రగ్స్ అడ్డాలుగా మారాయని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడే భావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆస్పత్రిలో పేషెంట్లు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్లో విద్యార్థులు గంజాయికి బానిసలు కావడం యువగళం పాదయాత్రలో చూశానని చెప్పారు. ఈ క్రమంలో యువత భవిత నాశనం అవుతుందనే ఆందోళనతో ఏపీలో డ్రగ్స్ దందా లను కట్టడి చేయాలని గతంలో ప్రధానికి లేఖ రాసినట్లు తెలి పారు. అయినా ఏపీలో గంజాయి తీవ్రత తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ వద్దని చెప్పాల్సిన కొంతమంది వైద్య



విద్యార్థులే డ్రగ్స్‌కు బానిసలయ్యారంటే, ఇది చాలా ఘోరమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా పాలకులు పట్టించుకోరని, ఇక ప్రజలే డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పిల్లలు మత్తుకి బానిసలు కాకుండా కాపాడుకుందామని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.



### పరిధి మీరి మాట్లాడుతున్న

# పొన్నవోలు

- అసలు ఏజీ దగ్గర ఖాళీపెట్టి.. ఏఏజి వద్దనే తాళం
- వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్న ఏఏజి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

3

## టూకీగా..!

### విద్యుత్ శాఖ అధికారులకు హైకోర్టు నోటీసులు

స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టులో అవకతవకలు జరిగాయని హైకోర్టులో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో విద్యుత్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ సహా మూడు డిస్కంల ఎండీలకు ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో అధిక ధరలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశారన్న పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. కేంద్ర గైడ్ లైన్స్ పాటించడం లేదని, మీటర్ల ఏర్పాటుపై స్టే విధించాలని ఆయన కోరారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ లాయర్‌ను ఆదేశించిన హైకోర్టు విచారణ 4 వారాలపాటు వాయిదా వేసింది.

### కృష్ణా జలాల పున:పంపిణీపై ట్రెబ్యునల్ విచారణ జనవరి 22కు వాయిదా

ఏపీ, తెలంగాణా రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పున:పంపిణీ చేయడంపై కృష్ణా ట్రిబ్యునల్ బుధవారం విచారణ జరిపింది. తదుపరి విచారణను జనవరి 22కు వాయిదా వేసింది. ఈలోగా ఏపీ, తెలంగాణా స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ ఫైల్ చేయాలని ఆదేశించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పున:పంపిణీపై చర్చించాలని కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ అంశంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్ట్ తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

### ఎన్నికల విధులకు ఉద్యోగుల వివరాలు కోరిన ఎన్నికల కమీషన్

రానున్న ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు గాను ప్రభుత్వంలోని వివిధ శాఖల ఉద్యోగుల వివరాలను అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర సిఈవో అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది వివరాలు అడిగారు. సీఈవో ఆదేశాలతో ప్రభుత్వ టీచర్లతో సహా అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వివరాలను కలెక్టర్లు

# బాబు ష్యూరిటీతో వైసీపీలో బెంబేలు

## జగన్ శిబిరంలో కలవరాన్ని ఎత్తి చూపిన అచ్చెన్నాయుడు, రామానాయుడు

(మొదటి పేజీ తరువాయి)

బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుండడంతో జగన్‌రెడ్డి మూలా వెన్నులో వణుకు మొదలైందని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసే తప్పుడు పార్టీని 2024 ఎన్నికల తర్వాత బంగాళాఖాతంలో కలిపేయడం తథ్యమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### ప్రజల డైటా చోరీ చేస్తుంది వైసీపీనే: నిమ్మల రామానాయుడు

భవిష్యత్ గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక జగన్ రెడ్డి,ఆయన గుమాస్తా సజ్జల అవాకులు, చెవాకులు పేలుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..."ప్రజల డేటా వైసీపీ చోరీచేస్తూ టీడీపీపై ఆరోపణలు చేయటం సిగ్గుమాలిన చర్య. భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే సంక్షేమం గురించి ప్రజలు చెప్తుంటే జగన్‌రెడ్డి, సజ్జలకు భయమెందుకు? అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం చేస్తామంటే మీకు వచ్చిన నొప్పేంటి? జగన్ రెడ్డి రైతు భరోసా కింద ఏడాదికి రూ.13,500 ఇస్తామని చెప్పి కేవలం రూ.7500 ఇస్తున్నారు, అది కౌలు రైతులకు వర్తింపజేయటం లేదు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన మహిళకు ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18 వేలిస్తామంటే మీకు వచ్చిన బాధేంటి? ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా ఒక్కొక్కరికి అమ్మఒడి రూ.15 వేలు అని జగన్‌రెడ్డి ఒక్కరికే పరిమితం చేశారు. అది కూడా రూ.14వేలు, 13వేలే ఇస్తున్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నా ఒక్కొక్కరికి ఏడాది రూ.15 వేలిస్తామంటే మీకు బెదురెందుకు? వైసీపీ పాలనలో విపరీతంగా నిత్యవసర ధరలు పెంచారు, గ్యాస్ ధర రూ.1200 పైనే ఉంది, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3ఉచిత గ్యాస్‌సిలిండర్లు ఇస్తాం, పేదవాడి వాహనం ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామంటే మీకు వచ్చిన ఇబ్బందేంటో చెప్పాలి. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, ప్రతి ఏటా మెగాడీఎస్సీ అని మాట తప్పి మడమ తిప్పి నిరుద్యోగులను జగన్‌రెడ్డి వంచించారు. పరిశ్రమలు, పెట్టుబడులు తరిమేశారు. యువగళం పథకం ద్వారా ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36వేలు ఇస్తామంటే మీకు వచ్చిన సమస్య ఏంటి? టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. జనాభాలో సగం ఉన్న బీసీలు వైసీపీ పాలనలో అన్ని విధాల అన్యాయాలకు గురవుతున్నారు. బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24శాతానికి తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 16800 రాజ్యాంగబద్ధ పదవుల్ని దూరం చేసిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డి. చరిత్రలో ఈ విధంగా ఏ ముఖ్యమంత్రి చేయలేదు. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు,ఆదరణ పథకం నిలిపేశారు. బీసీల రక్షణ చట్టం తెస్తామంటే జగన్‌రెడ్డి, సజ్జలకు వచ్చిన సమస్య ఏంటో చెప్పాలి. పూర్ టు రిచ్ పథకం కింద పేదల్ని ధనికుల్ని చేసే పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు.

### భవిష్యత్ గ్యారెంటీ ద్వారా వ్యక్తిగత వివరాలు తీసుకోవడం లేదు

భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా ఇంట్లో ఏ వయస్సు వారు ఎంతమంది ఉన్నారో, వారికి ఏ సంక్షేమ పథకాలు అందిస్తామో మాత్రమే చెప్తున్నాం. తప్ప వ్యక్తిగత వివరాలు తీసుకోవటం లేదు. టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తామని చంద్రబాబు, పవన్ సంతకాలతో కూడిన బాండ్లు అందిస్తున్నాం. ఇదంతా పారదర్శకంగా డిజిటల్‌గా అప్లోడ్ చేస్తున్నాం, ఇందులో తప్పేంటో జగన్ రెడ్డి, సజ్జల చెప్పాలి? 2024లో టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ బాండ్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేయటం జరుగుతుంది. వైసీపీ పాలనలో నిత్యవసర ధరలు, పెట్రోల్, గ్యాస్, డీజిల్, ఆర్టీసీ రేట్లు పెంచారు, డ్రైనేజీ, చెత్త పన్ను వంటి వాటితో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెప్తున్నారు. 300 యూనిట్లు విద్యుత్ వినియోగం దాటిందని, కారు ఉందని, హౌస్ మ్యాపింగ్ చూపించటం లేదని ఫించన్లు, రేషన్ కార్డులు తొలగించారని ప్రజలు మా వద్ద వాపోతున్నారు, పండుగ కానుకలు, అన్న క్యాంటీన్ వంటి సంక్షేమ పథకాలు జగన్ రెడ్డి రద్దు చేశారు. నాలుగున్నరేళ్లలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యలు దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ గ్యారెంటీ మ్యానిఫెస్టో రూపొందించాం. టీడీపీ జనసేన మిని మ్యానిఫెస్టోకే వైసీపీ నేతలు భయపడితే పూర్తి మ్యానిఫెస్టో వస్తే వైసీపీ నేతలు రాష్ట్రం వదలి పారిపోతారు. పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అని జగన్ మాట్లాడటం విడ్డూరం. దేశంలోని 29 ముఖ్యమంత్రుల్లో జగన్‌రెడ్డి అత్యంత ధనవంతుడు, 28మంది ముఖ్యమంత్రుల ఆస్తులు కలిపినా జగన్ ఆస్తులకు సరిపడవు. జగన్‌రెడ్డి అబద్ధాల పుట్ట, టీడీపీ మ్యానిఫెస్టో వెబ్ సైట్లో తొలగించామనేది పూర్తిగా అబద్ధంగా, సీఈవో ఆంధ్ర వెబ్ సైట్లో ఇప్పటికీ ఉంది. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ఆ అబద్ధాలను కొనసాగిస్తూ ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారు. జగన్ రెడ్డిది మోసకారి సంక్షేమం. పైన బటన్ నొక్కి రూ.10 ఇచ్చి కింద బటన్ నొక్కి రూ.100 లాక్కుంటున్నారని ప్రజలే చెప్తున్నారు. జగన్‌ని ఎప్పుడూ గద్దె దింపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. వైసీపీ మ్యానిఫెస్టోను అమలు చేసింది కేవలం 15శాతం మాత్రమే. ప్రత్యేక హోదా,



జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, కాపు కార్పోరేషన్‌కి ఏడాది రూ.2 వేల కోట్లు హామీలు ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలి. 5 ఏళ్లలో 25 లక్షల ఇళ్లు కడతామని అన్నారు, నాలుగున్నరేళ్లలో కనీసం 2 లక్షల ఇళ్లు కూడ కట్టలేదని ప్రభుత్వ లెక్కలే చెప్తున్నాయి. మద్య నిషేధం అని మద్యంపై వచ్చే ఆదాయాన్ని 15ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.38 వేల కోట్లు అప్పులు తెచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన జగన్‌రెడ్డికి, వైసీపీ నేతలకు భవిష్యత్ గ్యారెంటీపై మాట్లాడే హక్కు లేదు. గడగడపకు వైసీపీ కార్యక్రమంలో మహిళలు వైసీపీ నేతల్ని చీపుర్లతో కొడుతున్నారు, వైసీపీ మంత్రుల ముఖాలపై ప్రజలు తలుపులు వేస్తున్నారు. ప్రజలకు భద్రత, భరోసా ఇచ్చేందుకే బాబు ష్యూరిటీ భవిష్యత్‌కి గ్యారెంటీ కార్యక్రమం ఇది వైసీపీకి ఎందుకు తప్పుగా కనపడుతుందో సమాధానం చెప్పాలి" అని రామానాయుడు నిలదీశారు.

## జగన్ బెయిల్ రద్దుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

ఢిల్లీ: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బెయిల్ రద్దు వ్యవహారంలో ఎంపీ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో ఈ నెల 24న(శుక్రవారం) విచారణకు రానుంది. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, కేసులపై విచారణ వేగవంతం చేయాలని గతంలో తెలంగాణ హైకోర్టులో రఘురామరాజు పిటిషన్ చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. అనంతరం రఘురామ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో ఎంపీ రఘురామ సవాలుచేశారు. ఈ క్రమంలో జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం శుక్రవారం జరిపే విచారణ జాబితాలో రఘురామ పిటిషన్‌ను చేర్చింది. పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా,జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

## సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌పై సెబ్ పోలీసుల దాడి దారుణం


**కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి, చైతన్యరథం: అనంతపురంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డిపై తాడిపత్రి సెబ్ పోలీసుల దాడిని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఖండించారు. అక్రమ మద్యం సరఫరా చేసే వారిని వదలి అమాయకులపై ప్రతాపం చూపటం ఏంటని ప్రశ్నించారు. ముద్దాయి ఎవరో తెలియకుండా పోలీసులు దాడి చేసి గాయపర్చటం సెబ్ పనితీరుకు అద్దం పడుతోందన్నారు. గాయపడిన చంద్రశేఖర్ రెడ్డికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు బాధ్యులైన సెబ్ పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విశాఖలో లారీని ఢీ కొట్టిన ఆటో

### ఏడుగురు విద్యార్థులకు గాయాలు



విశాఖ, చైతన్యరథం: విశాఖ నగరంలోని సంగం శరత్ థియేటర్ కూడలి వద్ద పాఠశాల విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో... లారీని ఢీకొట్టింది. బుధవారం ఉదయం రైల్వే స్టేషన్ నుంచి సిరిపురం వైపు విద్యార్థులతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి లారీని ఢీకొంది. దీంతో ఆటో ఒక్కసారిగా మూడు పల్టీలు కొట్టింది. ఆటోలో ఉన్న ఏడుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. రహదారిపై రక్తపు మడుగులో పడి ఉన్న విద్యార్థులను సమీపంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆటోను ఢీకొట్టిన లారీ సుమారు 100 మీటర్ల దూరం వెళ్లి ఆగింది. అయితే... ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించిన అనంతరం పోలీసులు వెల్లడించారు.

### నా గుండెను పిండేసింది: నారా లోకేష్

విశాఖలో జరిగిన స్కూలు పిల్లల ఆటో ప్రమాదం తనను షాక్ కు గురిచేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ ప్రమాదం తన గుండెను పిండేసిందన్నారు. పసి బిడ్డలకు ఏమీ కాకూడదని... తిరిగి ఆడుతూ పాడుతూ స్కూలుకు వెళ్లే రోజు త్వరగా రావాలని ఆ దేవుణ్ని ప్రార్థించారు. ధైర్యంగా ఉండాలని తల్లిదండ్రులను లోకేష్ కోరారు.

## మద్యం, ఇసుక కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

అమరావతి: మద్యం, ఇసుక కేసుల్లో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలుచేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఇరువైపుల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం కేసుల విచారణను వాయిదా వేసింది. మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను గురువారానికి వాయిదా వేసింది. అలాగే ఇసుక పాలసీ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను శుక్రవారాని(ఈ నెల24)కి వాయిదా వేసింది. ఈ కేసులో తదుపరి వాదనలను అడ్వకేట్ జనరల్ వినిపించనున్నారు.

### సామాన్యులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే...

ఈ రెండు కేసుల్లోనూ చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలు పూర్తయ్యాయి. సీఐడీ అభియోగాలపై ఆధారాలు లేవని వారు వాదించారు. రాజకీయ కక్షతోనే వరుస కేసులు నమోదు చేస్తున్నారంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 17-ఏ నిబంధన చంద్రబాబుకు వర్తిస్తుందని పేర్కొన్నారు. అభియోగాలు నమోదుకు గవర్నర్ అనుమతి తీసుకోలేదన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని క్రిమినల్ కేసు ద్వారా విచారణ జరపకూడదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. ఉచితంగా ఇసుకను ఇచ్చారు కాబట్టి ఖజానాకు నష్టం జరిగిందని అనడానికి వీల్లేదన్నారు. అది ప్రభుత్వ నిర్ణయం, సామాన్యులకు మేలు చేయాలనే ఉద్దేశంతో చేసిన నిర్ణయంగానే చూడాలని కోరారు. ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టేందుకు ఏముంటుందని ప్రశ్నించారు. ఉచిత ఇసుక అనేది ఏవిధంగానూ చట్ట విరుద్ధం కాదని వాదించారు. ఇసుక ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో పేదలకు, భవన నిర్మాణ పనులకు అందుబాటులో ఉండేలా అప్పటి ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇవ్వాలని ఈ విధాన పరమైన నిర్ణయం తీసుకుందని కోర్టుకు తెలిపారు. కాగా సీఐడీ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ పబ్లిక్ సర్వెంట్‌గా ఉంటూ చంద్రబాబు అధికార దుర్వినియోగం చేశారని మద్యం కేసులో సీఐడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. కేబినెట్ నిర్ణయానికి విరుద్ధంగా విధాన నిర్ణయం తీసుకున్నారని కోర్టుకు తెలిపారు. దాని వల్ల భారీగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం వచ్చిందని పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం వెళ్లాలి లేదా సవరించి ముందుకు వెళ్లాలని... అలా కాకుండా వెళ్లే అవినీతి విస్తృతం అవుతుందని వివరించారు.

# పరిధి మీరి మాట్లాడుతున్న పొన్నవోలు

- అసలు ఏజీ దగ్గర ఖాళీపెట్టి.. ఏఏజి వద్దనే తాళం
- వైసీపీ కార్యకర్తలా వ్యవహరిస్తున్న ఏఏజి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



అమరావతి, చైతన్యరథం: ఒక పనికిమాలిన, చెత్త న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌అని, న్యాయవాద వృత్తికే కలంతం తీసుకువస్తున్న వ్యక్తి అని,అసలే కోతి.. కల్లు తాగి.. గంతులేస్తున్నట్లు ఉంది అతని వ్యవహార మని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేత వర్ల రామయ్య పేర్కొన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. "పొన్నవోలు తన పరిధి దాటి మాట్లాడుతున్నాడు. ఏ అడ్వకేట్ జనరల్ కూడా బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడటం నేను చూడలేదు. ఎందుకురా చంపావు అని మొద్దు శ్రీనుని అడిగితే మా బావ కళ్ళలో ఆనందం చూడటానికి అన్న ట్లు ఎందుకయ్యా చిందులేస్తున్నావు ఏఏజి అంటే జగన్ మోహన్‌రెడ్డి కళ్ళలో ఆనందం చూడాలని అన్నట్లు ఉంది పొన్నవోలు వ్యవహార శైలి. నిజంగా జగన్ మోహన్‌రెడ్డి కళ్ళల్లో ఆనందం చూడటమే నీ లక్ష్యం.. దాని కోసం న్యాయవాద వృత్తినైనా భంగ పరుస్తా అని నువ్వు అనుకుంటే వెంటనే నీ పదవికి రాజీనామా చేసి వైకాపా చొక్కా వేసుకొని రా..రాజకీయంగా ఫైట్ చెయ్ దమ్ముంటే. ఏఏజి పదవి అనేది ఎక్కడా లేదు. అసలు ఆ పదివి రావటమే ఎక్కువ నీకు. అసలే ఏజి దగ్గర ఖాళీ పెట్టి ఉంటే దాని తాళం మాత్రం ఏఏజి దగ్గర ఉంది. అడ్వకేట్ జనరల్‌కి మన రాజ్యాంగంలో ఉన్నత స్థానాన్ని కల్పించారు. 175 ఎమ్మెల్యేలు ఉంటే 176 ఎమ్మెల్యేగా ఉంటాడు. ప్రభుత్వానికి న్యాయపరమైన వ్యవహారాలను శాసనసభలో కూర్చొని తెలియజేసి అత్యున్నత అవకాశాన్ని రాజ్యాంగం కల్పిస్తే.. ఈయన బహిరంగంగా ప్రెస్ మీట్‌లు పెట్టి కరడుకట్టిన వైకాపా కార్యకర్తలా మాట్లాడుతున్నాడు. ఏఏజి ప్రెస్ మీట్ పెట్ట టానికి నిందుతుడికి శిక్ష పడడానికి ఏం సంబంధం ఉంది? సంజయ్‌కు గైడ్ లైన్స్ ఇవ్వాల్సింది పోయి ప్రెస్ మీట్‌లు పెడుతున్నావు. ఏజి శ్రీరామ్‌కు పదవిని అలం కరణగా ఇచ్చి తన కాళ్ళ దగ్గర కూర్చునే, తన జేబులో వ్యక్తి అయిన పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి ఏఏజి పదవిని ఇచ్చాడు జగన్‌రెడ్డి. ప్రజలు జీతాన్ని ఇస్తుంటే జగన్‌కు, వైకాపా పార్టీకి సేవ చేయటం, హైదరాబాద్, ఢిల్లీ పోయి ప్రెస్ మీట్‌లు పెట్టిటానికి ఏ అధికారం ఉంది పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి? నీకు సిగ్గు ఉండాలి.న్యాయ మూర్తి తీర్పును తప్పుపట్టవద్దని మేము అనటం లేదు. కానీ కోర్టులో యువర్ హానర్‌ని మర్యాదగా మాట్లాడి బయట ఏక వచనంలో మాట్లాడటం సిగ్గు చేటు. హై కోర్టు చివాట్లు పెడితే సిగ్గుతో తలవంచు కోవలసినది పోయి ఎగిరెగిరి నాట్యం చేస్తున్నావు.సబ్ కాంట్రాక్టర్‌లు తప్పు చేస్తే అది చంద్రబాబుకి ఎలా ముడిపెడతావు అని అడిగింది కోర్టు నిన్ను. ఒక ముద్దాయిని ఇంతలా హింస పెడతారా? 24గంటలు గడవక ముందే హైకోర్ట్ తీర్పుపై సుప్రీం కోర్టులో పిటిషన్ వేసారు అంటే నీ లక్ష్యం సత్యం కాదని చంద్రబాబే అని అర్థ మవుతుంది. జగన్ రెడ్డి కూడా ఉదాసీనంగా ప్రజల డబ్బును వీరికి ఇస్తున్నారంటే దాని అర్థం రేపు అయన కేసులను వాదించుకోవటానికే. ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ ఢిల్లీ వెళ్ళాలి.. అలాంటిదీ నువ్వు ఎందుకు వెళ్ళావు? సీక్రెట్ అకౌంట్‌లోకి డబ్బులు వచ్చాయని అంటు న్నావు.. నీకు దమ్ము, సిగ్గు, లజ్జా, మానం ఉంటే నేను పార్టీ ఆఫీసులోనే ఉంటా ఓపెన్ డిబెట్‌కి వస్తావా? లేకా పిచ్చి మాటలు పిచ్చి కుక్కలా మాట్లాడటమేనా? నిజంగా వాటి మీద నీ దగ్గర ఆధారాలు ఉంటే కోర్టుకి ఎందుకు చూపించలేదు? 73ఏళ్లు ఉన్నవారికి కేసులు లేవని నాట్యం చేస్తున్నావు నువ్వు న్యాయవాదివా? ఎంతోమంది మహానుభావులు అడ్వకేట్ జనరల్‌గా చేసారు కాని ఇంత దిగజారుడుతనంగా వ్యవహరించ లేదు. నీ ప్రతీ నాట్యానికి ఖరీదు కడుతున్నాం.. నువ్వు తప్పుడు కేసుల్లో కొట్టేసిందంతా కక్కింస్తాం గుర్తుపెట్టుకో.

### జాతి సంపద చంద్రబాబుపై అక్రమ కేసులు పెడతారా?

చంద్రబాబు దేశ సంపద అని ఆనాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అన్నారు. అలాంటి వ్యక్తిపై అక్రమ, దొంగ కేసులు పెడతారా? నువ్వు ఎగిరి ఉమ్ము వేస్తే సూర్యుడిలాంటి చంద్రబాబుకి ఏమవదు. నీ మొహం మీదే పడుతుంది. అసలు నీ లాంటోడిని మరలా ఏఏజిగా కొనసాగించి నిన్నే జగన్‌రెడ్డి అక్రమ కేసుల్లో నాట్యమాడిస్తే ఎలా ఉంటదో అని నా ఆలోచన ఉంది.దీనిపై చంద్రబాబుతో మాట్లాడుతా. రేపు జగన్‌రెడ్డి అధికారం నుంచి దిగిపోయి కోర్టు మెట్లెక్కు తాడు. అవినీతి అంటే పొసకని వ్యక్తి చంద్రబాబు అయితే అవినీతి అంటే ప్రాణం జగన్ రెడ్డి. ఏఏజి పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి ఫిర్యాదు చేయబోతున్నాం. న్యాయమూర్తులపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా ఉరుకోబోమన్న సంజయ్ దగ్గరకు కూడా ఇదే ఫిర్యాదు చూపి సుధాకర్‌రెడ్డిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారో అడుగుతాం" అని వర్లరామయ్య అన్నారు.

## రూ.430 కోట్లతో పేద సీఎం ఇంటి నిర్మాణం

**- వంగలపూడి అనిత**

విశాఖపట్నం, చైతన్యరథం: సీఎం జగన్‌పై టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రూ.430 కోట్లు పెట్టి పేద ముఖ్యమంత్రి విశాఖ లో ఇల్లు కడుతున్నారని, అనేకచోట్ల ఆయనకు ప్యాలెస్‌లు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ప్రతి మీటింగ్‌లలో మీ బిడ్డకు పత్రికలు, టీవీలు, సోషల్ మీడియా లేదని జగన్ అబద్ధాలు చెబుతున్నారని, మరి సాక్షి ఛానల్, పేపర్ ఎవరిదని ఆమె ప్రశ్నించారు. సాక్షి మీడియాకు జగన్ సతీమణి భారతి చైర్మన్ కాదా?.. సాక్షి పేపర్‌పై వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఫోటో ఎందుకు ముద్రిస్తున్నారని నిలదీశారు.

## ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వాహన శ్రేణిని అడ్డుకున్న పోలీసులు

కడప, చైతన్యరథం:హత్యాయత్నం కేసులో అరెస్టయి జైలు కు వెళ్లిన కడప జిల్లా ప్రొద్దటూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛా ర్జ్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి బెయిల్‌పై బుధవారం కడపజైలు నుండి విడుదలయ్యాడు. ఆయన ప్రొద్దటూరుకు బయల్దేరగా పెద్ద వాహన శ్రేణి అయన్ను అనుసరించింది. ప్రవీణ్‌కుమార్ రెడ్డికి మద్దతుగా పెద్దఎత్తున అభిమానులు తరలివచ్చి ఆయన వెంట అను సరించారు. అయితే పోలీసులు ఆయన వాహన శ్రేణిని అడ్డుకున్నారు. తానేమీ ర్యాలీ చేయడం లేదని, తన ఇంటికి మాత్రమే వెళ్తున్నానని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చెప్పినా పోలీసుల వినిపించుకోకుండా కొద్ది వాహనాలను మాత్రమే వదిలారు.

# జగన్‌రెడ్డి కుట్రలో పావుగా ఆర్.కృష్ణయ్య

- వ్యక్తిగత లబ్ది కోసం బీసీల్లో ఐక్యతను చెడగొట్టే ప్రయత్నం
- బీసీలకు జరగుతున్న అన్యాయంపై సమాధానం చెప్పగలరా?
- సిఎంకు కొల్లు రవీంద్ర బహిరంగ లేఖ



అమరావతి, చైతన్యరథం: సొంత రాష్ట్రంలోని బీసీలను ఆర్.కృష్ణయ్య గాలికి వదిలేశారని, ఆయనొక్కడి వ్యక్తిగత లబ్దికోసం జగన్‌రెడ్డి కుట్రలో పావుగా మారి ఏపీ బీసీల్లో ఐక్యత చెడగొట్టేందుకు దిగజారాడాని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు,మాజీ మంత్రి కొల్లు రవీంధ్ర ధ్వజమెత్తారు. నాలుగున్నరేళ్ల పాలనలో బీసీలకు అన్యాయం, దగా తప్ప చేసిందేంటి ప్రశ్నించారు. రాష్ట్రంలోని బీసీలు ఏం మంచి జరిగిందో ఆర్.కృష్ణయ్య గానీ, జగన్‌రెడ్డి గానీ సమాధానం చెప్పగలరా అంటూ సిఎం జగన్‌రెడ్డికి కొల్లు రవీంద్ర బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలో రూ.75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, ఆదరణ లాంటి 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారని, రిజర్వేషన్లు 34% నుండి 24%కి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ద పదవులు దూరం చేశారని, 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేస్తున్నారని, అందులో అత్యధిక భాగం బీసీలవేనని తెలిపారు. 70వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదని, 74 మంది బీసీలను హత్య చేశారని, వేల మందిపై తప్పుడు కేసులు పెట్టి, దాడులు చేసి వేధించారని చెప్పారు. 13 బీసీ భవనాలు, 1187కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను నిలిపివేశారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దుకు సుప్రీంకోర్టుకు వెళ్లి చీవాట్లు తిన్నారని, విదేశీ విద్య, పెళ్లి కానుకలు, చంద్రన్న బీమా వంటి పథకాలు రద్దు చేశారని చెప్పారు.

మద్యం ధరలు పెంచి, నాసిరకమైన మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడుచేసి, 30 వేల మంది ప్రాణాలు తీసి వారి భార్యల మాంగళ్యాలు తెంచారని, మద్యం బాధితుల్లో అత్యధికులు బీసీలేనని, ధరలు, ఛార్జీల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.2.80లక్షల భారం వేశారని, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకపోవడంతో కేంద్ర నిధులు రూ.16వేల కోట్లు పోయాయని, 16 యూనివర్శిటీల్లో వీసీలుగా ఒక్కరే బీసి అని, మిగిలిన వాటిలో సొంత సామాజిక వర్గంతో నింపారని గుర్తు చేశారు. నామినేటెడ్ పదవుల్లో 90శాతం సొంత వర్గమేనని, సలహాదారుల్లో ఒక్క బీసీ కూడా లేదని తెలిపాడు.

అమరావతిలో 10 ఎకరాల్లో జ్యోతిరావుపూలే విగ్రహం, మెమోరియల్ ఏర్పాటును రద్దు చేశారని, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా, నిధులు ఇవ్వకుండా వాటి ఛైర్మన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని తెలిపారు. టీడీపీకి చెందిన బీసీ నేతలు కింజరాపు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్న పాత్రుడు, కిమిడి కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర, బీదా రవిచంద్ర యాదవ్, కాలవ శ్రీనివాసులు, బండారు సత్యన్నారాయణమూర్తి, కూన రవికుమార్, పల్లా శ్రీనివాస్ యాదవ్, ఆదిరెడ్డి అప్పారావు కుటుంబం, పంచుమర్తి అనురాధ, గౌతు శిరీష లాంటి వారిపై కేసులు పెట్టి వేధించారని తెలిపారు. పైన పేర్కొన్న అంశాలన్నింటిపై సిఎం జగన్ గానీ, ఆర్.కృష్ణయ్య గానీ సమాధానం చెప్పగలరా అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు.






# నారా లోకేష్‌తో యరపతినేని మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్, చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు హైదరాబాద్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు, లోకేష్ పై పెట్టిన సిఐడి కేసుల గురించి చర్చించారు. అక్రమ అరెస్టుల గురించి హైకోర్టు చేసిన కామెంట్స్ మీద ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిందని యరపతినేని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబు నాయుడుని రాజకీయ కక్షతో అక్రమ అరెస్టు చెయ్యడంతో ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి మీద చాలా వ్యతిరేకత వచ్చిందని, చంద్రబాబు నాయుడుపై సానుభూతి అదే విధంగా తెలుగుదేశం పార్టీ మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలదనే ఒక నిర్ణయానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కూడా వచ్చారని యరపతినేని చెప్పారు. "యువగళం పాదయాత్ర" కూడా క్యాడర్లో ఉత్సాహాన్ని కూడా నింపిందని, దాన్ని చూసి తట్టుకోలేకనే ఈరోజు ఇన్ని కేసులు పెట్టి, 3 నెలలు ఈరోజు పాదయాత్రను కూడా ఆపించారని, మరలా మీరు త్వరలోనే పాదయాత్ర స్టార్ట్ చేసి మరలా క్యాడర్లో నూతన ఉత్సాహం నింపాలనుకోవడం చాలా శుభ పరిణామమని అన్నారు. గురజాల నియోజకవర్గంలో జరిగిన కొన్ని పరిణామాలను కూడా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, నియోజకవర్గంలో "భవిష్యత్తుకు గ్యారంటీ" స్టేట్లో సెకండ్ ర్యాంకు వచ్చిందని, అదేవిధంగా గతంలో సభ్యత్వ నమోదులో కూడా స్టేట్ సెకండ్ రావటం, ఇబ్బందులు ఉన్నా, అక్రమ కేసులు పెట్టినా, నిర్బంధం ఉన్నా ఎటువంటి పరిస్థితుల్లో వెనక్కి తగ్గేది లేదని యరపతినేని స్పష్టం చేశారు. గురజాల, మాచర్ల నియోజకవర్గాల మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని యరపతినేని పేర్కొన్నారు.



# శ్రీకృష్ణదేవరాయ వర్శిటీలో ఉద్రిక్తత...

## వివాదంగా మారిన వైఎస్ విగ్రహ ఆవిష్కరణ



అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వైఎస్సార్ విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. బుధవారం యూనివర్సిటీలో వైఎస్ విగ్రహ విష్కరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ విద్యార్థి సంఘాల నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థి నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. తోపులాటలో విద్యార్థుల చొక్కాలను పోలీసులు చింపేశారు. అయితే ఉద్రిక్తత నడుమే వైఎస్ఆర్ విగ్రహాన్ని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్ ఆవిష్కరించారు. విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ఈడ్చుకెళ్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు యూనివర్సిటీలో రాజకీయ నేతల విగ్రహాలు వద్దంటూ ఆందోళనలు చేస్తున్నప్పటికీ యూనివర్సిటీ యంత్రాంగం పట్టించుకోని పరిస్థితి. విద్యార్థుల ఆందోళనలను పెడచెవిన పెట్టి మరీ వైఎస్ విగ్రహావిష్కరణకు యూనివర్సిటీ యంత్రాంగం పూనుకుంది.

**విశ్వవిద్యాలయాల్లో నీచ రాజకీయాలా: టిఎన్ఎస్ఎఫ్**

దేవాలయాల్లాంటి విశ్వవిద్యాలయాల్లో ఇలాంటి నీచమైన రాజకీయాలు మానుకోవాలని, కేవలం వైయస్సార్ పార్టీ చెందిన కొంతమంది కార్యకర్తలుకు దాదాపు పది మందికి ఉద్యోగాలు ఏర్పాటు చేసి వారి చందాల తో లక్షల్లో వసూలు చేసి వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి విద్యాలయాల్లో కూడా రాజకీయాలు చేస్తున్న ఈ వైయస్సార్ ప్రభుత్వ నీచ సంస్కృతికి త్వరలోనే ప్రజలు సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని టిఎన్ఎస్ఎఫ్ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు ధనుంజయనాయుడు పేర్కొన్నారు. అంతగా విగ్రహాలు ఏర్పాటు చేయాలి అంటే దేశం కోసం , భారతదేశం స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసిన పెద్దలు, మేధావులు ఉన్నారని, అలాంటి వారి విగ్రహాలను ఏర్పాటు చేయడాన్ని ఈ ప్రభుత్వం మరిచి, కేవలం వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పంతంతో స్థానిక ఎమ్మెల్యే కూడా వచ్చి విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా దారుణమన్నారు. ఇలాంటి సంస్కృతిని మానుకోవాలని వైయస్సార్ పార్టీ నాయకులకు తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీనరసింహ కార్యదర్శి సురేష్ కుమార్, అధికార ప్రతినిధి జిల్లా కప్పల నరేష్, దినేష్ పునీత్ కుమార్ భరత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# చంద్రబాబు ఇస్తున్న భవిష్యత్తు గ్యారెంటీని విశ్వసిస్తున్న ప్రజలు

**ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకే బెయిల్ రద్దు కోరుతూ**

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వం**

**నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజు**

ఢిల్లీ: రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారెంటీకి తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇస్తున్న భరోసాను వారు విశ్వసిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తోందని నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ "జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన ఆయన మళ్లీ ప్రజల్లోకి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ గురించి వివరిస్తే, ప్రజలు విశ్వసించి ఓటేస్తారని భయం ప్రభుత్వ పెద్దలకు పట్టుకుంది. అందుకే, చంద్రబాబునాయుడు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారని నరసాపురం ఎంపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘురామకృష్ణం రాజు అన్నారు. బుధవారం నాడురచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సాక్షి రాతలు, రాష్ట్ర ప్రభుత్వ సదాహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బేల మాటలు... రాష్ట్ర అడిషనల్ అడ్వకేట్ జనరల్ సుధాకర్ రెడ్డి బోడి మాటలు వింటే చాలు ఈ విషయం అర్థమవుతుందన్నారు. చంద్రబాబునాయుడు జైల్లో ఉన్న ఒకటే... బయట ఉన్నా ఒకటేనని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొనగా, రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు బెయిల్ రద్దుచేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించడం హాస్యాస్పదంగా ఉంది. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ అడిషనల్ అడ్వకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డి దగ్గరుండి చంద్రబాబు నాయుడు బెయిల్‌రద్దు పిటిషన్ దాఖలు చేశారు. జగన్మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తులకు బెయిల్‌పై ఉండడానికి అర్హతలేదని గతంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను చంద్రబాబునాయుడు బెయిల్ తీర్పులో ప్రస్తావించారు. దీనితో, అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్లో మీడియా ప్రతినిధుల ముందు జగన్మోహన్‌రెడ్డి మెప్పు కోసం విజృంభించారు. అవసరమైతే సీఆర్పీసీని మార్చాలని సూచించిన సుధాకర్‌రెడ్డి, అంతటితో ఆగకుండా న్యాయస్థానంపై, న్యాయమూర్తిపై కూడా తీవ్ర వ్యాఖ్యలుచేసి వెంటనే నాలుక కరుచుకొని, న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేయొద్దని సర్దిద్దుకున్నారు.

తీర్పుపై ఏమైనా మాట్లాడ వచ్చునని సుధాకర్‌రెడ్డి సెలవిచ్చారు. తాను కొన్ని స్టేట్మెంట్లు ఇస్తే పరిగణలోకి తీసుకుంటామని చెప్పి,తీసుకోలేదని ఫైర్ అయ్యారంటూ రఘు రామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు.సుధాకర్‌రెడ్డి ఏకపాత్రాభినయంతో జగన్మోహన్ రెడ్డి ఊరట చెంది ఉంటారు. కానీ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించే అవకాశాలు లేవని" రఘు రామకృష్ణంరాజు అన్నారు.

# బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్ల ఆందోళన

## రాష్ట్ర బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మద్దతు




విజయవాడ: పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజయవాడలో 8 జిల్లాలకు చెందిన గుత్తేదారులు ఆందోళన చేపట్టారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గుత్తేదారులు ఆందోళన చేపట్టారు. గుత్తేదారులకు రాష్ట్ర బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మద్దతు తెలిపారు. పులివెందుల, డోన్ నియోజకవర్గాల్లోనే బిల్లుల చెల్లింపు సరికాదన్నారు. ఆర్థికశాఖ అధికారి సత్యం చెప్పేవన్నీ అసత్యాలేనని మండిపడ్డారు. గుత్తేదారులను రక్షించాలి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు.రోడ్లు వేశాం... రోడ్డున పడ్డాం... అంటూ గుత్తేదారుల ఆవేదన వ్యక్తంచేశారు.తమ ఆస్తులు అమ్ముకుని,అప్పులుచేసి పనులు చేశామని గుత్తేదారులు వివరించారు. చేసిన అభివృద్ధి పనులకు వరుస క్రమంలో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘంనాయకులు చెరువు రామకోటయ్య మాట్లాడుతూ వివిధ ప్రభుత్వశాఖల పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు సకాలంలో బకాయిలు చెల్లించలేకపోవడం వలన వడ్డీల భారంతో తీవ్రంగా సతమవుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాఘవరావు ప్రసంగిస్తూ బిల్లులు చెల్లించక పోవడం వలన పనులు నిర్వహణలో స్థబ్దత ఏర్పడి దీనిపై ఆధారపడ్డ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కే.శేఖర్‌బాబు మాట్లాడుతూ అనేక పనుల నిమిత్తం వడ్డీలకు సొమ్ములు తెస్తున్నామని, బిల్లు చెల్లింపుల్లో ఆలస్యం కావడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సోదర కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల్లో పెండింగ్ పడిపోయాయని, తక్షణమే బిల్లులు చెల్లించాలని బాయ్, సబ్‌స్కా సంఘాల సభ్యులు డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో సంఘాల ప్రతి నిధులు ఎన్.నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తోంది : కోండ్రు



రాజాం చైతన్యరథం: వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది అని మాజీ మంత్రి కోండ్రుమురళీమోహన్ అన్నారు. విశాఖపట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం దళితులపై దమన ఖాండకు నిరసనగా దళిత శంఖారావం అనే కార్యక్రమంలో పాల్గొన్న కోండ్రు మురళీమోహన్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూసీఎం జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు.కనీస కార్పోరేషన్ రుణాలు ఇవ్వలేని ఇదొకప్రభుత్వమా అని సీఎం జగన్ పై మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు 3000 ఎకరాల భూమిని అందజేశామని కోండ్రు గుర్తుచేశారు. ఈ వైసీపీ ప్రభుత్వం లో ఎస్సీ, ఎస్టీలు దగాపడ్డారని ఎద్దేవా చేశారు.విదేశీ విద్య పథకం ద్వారా ఈ ప్రభుత్వ హయాంలో జగన్‌రెడ్డి ఎంతమంది దళిత యువకుల్ని విదేశాలకు పంపాడో సమాధానం చెప్పాలని కోండ్రు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వ పాలనలో దళితులపై దౌర్జన్యాలు దాడులు అక్రమ కేసులు విపరీతంగా పెరిగాయన్నారు.

ప్రశ్నించడమే పాపమన్నట్లు దాడులకు తెగబడుతున్నారు. చాలా చోట్ల దళితులపై హత్యలకు పాల్పడుతున్నారన్నారు. దళిత డాక్టర్ నుంచి దళిత డ్రైవర్ వరకు అందరూ ప్రభుత్వ దాష్టీకానికి బలైనవారే, వైసీపి ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ సుబ్రమణ్యం ని హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే సన్మానం చేసి పాలాభిషేకం చేశారు,తెలుగుదేశం పార్టీ పరిపాలనలో ఎప్పుడూ ఎస్సీ,ఎస్టీ ల పై దాడులు జరగలేదని కోండ్రు అన్నారు, నేటి వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా దళితుల పై దాడులు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల మంది దళితులు నిరుద్యోగులుగా, నైపుణ్యాభివృద్ధి లోపంతో బాధపడుతున్నారని కోండ్రు అన్నారు. ప్రశ్నించడమే పాపమన్నట్లు దాడులకు తెగబడుతున్నారు, దళిత అధికారి అచ్చెన్న చనిపోతే జగన్ ఎందుకు మాట్లాడరు అని కోండ్రు ప్రశ్నించారు.

# కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు



చిత్తూరు చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గ ప్రజలకు, గ్రామాలకు, పట్టణానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా పనిచేసే దిశగా టిడిపి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గతం గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం శాంతిపురం మండలం అబకలదొడ్డి పంచాయతీలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పర్యటించారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అబకలదొడ్డి లో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అబకలదొడ్డి పంచాయతీకి చెందిన రాయల్ బుజ్జి పలువురు వైసిపి కార్యకర్తలను టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వైసిపి ప్రభుత్వం గడచిన నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అబకలదొడ్డి పంచాయతీకి గ్రామానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరించారు.గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను గ్రామీణ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.గ్రామాల లోని ఇంటి ఇంటికీ తిరుగుతూ బాబు ష్యూరిటీ బావుష్యత్ గారంటీ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు ఎన్నడు లేని విధంగా లక్ష ఓట్ల మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి కి ఓటు వేసే అదృష్టం ఒక్క కుప్పం ప్రజలకు మాత్రమే ఉందన్నారు.మీతో పాటు పదిమందితో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయించాలని అభ్యర్థించారు. లక్ష ఓట్ల మెజారిటీ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామీణ ప్రాంతంలో ఇంటి తిరుగుతూ అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ విశ్వనాథ్ ,కార్యదర్శి నాగరాజు, మండల తెలుగుదేశం మాజీ అధ్యక్షులు విజయరామిరెడ్డి,ఏఎంసి నాగరాజు, చంద్రశేఖర్, మాజీ ఏఎంసి డైరెక్టర్ బసవరాజు, మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ వెంకటేష్, ఆంజనేయ రెడ్డి, రామచంద్ర నాయుడు, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన



సత్యవేడు చైతన్యరథం: టీడీపీ, జనసేన పార్టీ నాయకులు అధ్వర్యంలో మంగళవారం జంబుగోళం రోడ్డుపై వరి నాట్లు నాటి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు మాట్లాడుతూ తడ, కాళహస్తి రోడ్డు నుండి 16 గ్రామాల మీదగా జంబుగోళం రోడ్డును అప్పటి టిడిపిప్రభుత్వం నిర్మించిందన్నారు, అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డుకు ఎటువంటి మరమ్మత్తులు చేపట్టక పోగా స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం అనుచరులు ఈ మార్గంలో ఉన్న ఇసుక రీచ్ నుంచి ఇసుకను తమిళనాడుకు అక్రమంగా తరలించడంతో ఏడు కిలోమీటర్లు ఉన్న రోడ్డు ధ్వంసం అయ్యిందన్నారు, వైసిపి ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఈ రోడ్డుకు మాత్రం గరిటడు మట్టి వేసిన దాఖలాలు లేవన్నారు, ఇదే రోడ్డు నుంచి పూసల పల్లె నుంచి చెన్నయి గుంట వరకు 1,32 కోట్లు మంజూరు చేసి కొంతమేర పనులు చేసి ఆపివేయడం జరిగిందన్నారు, తక్షణం జంబుగోళం రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు భాషా, నాయకులు మనీ, భాస్కర్ యాదవ్, ముని రాజా, ఉషారాణి, సుబ్రహ్మణ్యం, మురళి, శేఖర్, నరేంద్ర యాదవ్, సర్పంచులు ప్రకాష్ నాయుడు, దాము తదితరలు పాల్గొన్నారు

# పాణ్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



పాణ్యం చైతన్యరథం: పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు చరిత రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,నన్నూరు గ్రామ నాయకులు విశ్వేశ్వర రెడ్డి,విజయుడు,మైనారిటీ నాయకులు ఖాజమియ, వార్డ్ మెంబర్ సర్దార్ బెగ్,షేరు,జాకీర్ హుస్సేన్,షఫీ,వెంకట నాయుడు,శేఖర్,చంద్ర శేఖర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మోహన్, వడ్ల బాషా,జనసెనా సైనికులు సాయి, వేణు,మండల నాయకులు లక్ష్మీకాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు



**భూమా అఖిలప్రియ అధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ..**

**చాగలమర్రి మండలం మల్లివేముల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పథకాలను వివరించి అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేశారు.**

# చంద్రబాబుపై నమోదైన మద్యం కేసులో బయటపడ్డ డొల్లతనం



అమరావతి: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన మద్యం కేసులో డొల్లతనం బయటపడింది. ఫైల్స్‌పై చంద్రబాబు సంతకాలు ఎక్కడా లేవు. ప్రివిలేజ్ ఫీజ్ రద్దు చేసి షాప్‌లకు లబ్ధి కలిగించారని ఆరోపించారు. డిస్టలరీలకు ఆయా చిత లబ్ధి కలిగించారని చంద్ర బాబుపై ఆరోపణలు చేశారు. సీఐడీ దాఖలు చేసిన రికార్డ్‌లో వెల్లడైన అసలు నిజాలతో కలవరం మొదలైంది. ప్రివిలేజ్ ఫీజ్ రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం ఫైల్ అసలు చంద్రబాబు వద్దకు వెళ్లలేదని వెల్లడైంది. సీఐడీ దాఖలు చేసిన రికార్డ్‌లో ఈ అంశాలు బహిర్గతమయ్యాయి. ప్రివిలేజ్ ఫీజ్ రద్దు ఫైల్ పై క్రింద స్థాయిలో నిర్ణయం తీసుకున్నట్టు బహిర్గతమైంది. ఎస్పివై డిస్టలరీస్ చెల్లించాల్సిన వడ్డీపై లీగల్ ఒపీనియన్ కోసం న్యాయశాఖకు పంపి నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు ఫైల్‌పై రాశారు. న్యాయశాఖ సూచనల మేరకే వాయిదాల పద్ధతిలో చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారు. సంబంధం లేని అంశాలతో చంద్రబాబుపై ఎలా కేసు పెడతారని న్యాయవాదులు ప్రశ్నిస్తున్నారు.

# బాబుని గెలిపిద్దాం భవిష్యత్తుని నిర్మించుకుందాం: కన్నా



సత్తెనపల్లి చైతన్యరథం: బాబుని గెలిపిద్దాం భవిష్యత్తుని నిర్మించుకుందాం అని మాజీ మంత్రి, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలంలోని చౌటపాపాయిపాలెం గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలపై చర్చావేదిక కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య గారు చౌటపాపాయిపాలెం గ్రామ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి జగన్ రెడ్డి

**- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ చైతన్యరథం: బీసీల ద్రోహి జగన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామం నందు బుధవారం నాడు వైసీపీ పార్టీ వికర్షితులై బాబుతోనే బీసీల జీవితాలలో వెలుగులు నిండుతాయని బీసీ కాలనీ నుంచి 55 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి రావడంతో స్థానిక తెదేపా నేతలతో కలిసి పార్టీలోకి వచ్చిన వారిని పార్టీ కండువా కప్పి తెలుగు దేశం పార్టీలోకి తంగిరాల సౌమ్య సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జుజ్జూరు గ్రామం బీసీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి చేకూరే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక జనసేన తెదేపా నేతలతో కలసి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీలు అన్న జగన్మోహన్ రెడ్డి నేడు గాలికి వదిలేశారు. అధికారంలోకి రావడానికి బీసీ ఓటు బ్యాంకును ఉపయోగించుకున్న మోసకారి జగన్ రెడ్డి అధికారం చేపట్టగానే జగన్మోహన్ రెడ్డి బీసీల కార్పొరేషన్లు బీసీల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారని ఆమె మండిపడ్డారు.

చైతన్యరథం

# అంతిమ విజయం చంద్రబాబుదే!

భారత న్యాయవ్యవస్థపై ప్రజల్లో ప్రగాఢమైన నమ్మకం ఉంది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడం ద్వారా అది మరింత పెరిగింది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని న్యాయస్థానాలే పరిరక్షిస్తున్నాయి. జగన్ రెడ్డి లాంటి వ్యక్తుల వల్ల పవిత్రమైన వ్యవస్థల ప్రతిష్ట మసకబారకుండా అప్రమత్తంగా ఉండాలి. ప్రతి ఒక్కరిపై దాడులు చేయడం, కేసులు పెట్టడం ప్రభుత్వ ఉన్మాదానికి నిదర్శనం. పీడనకు, హింసకు ప్రజాస్వామ్యంలో తావుండకూడదు. ఇది చంద్రబాబుపై దాడి కాదు.. ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడి. తప్పుడు కేసులు న్యాయస్థానాల ముందు నిలబడవని తెలిసి కూడా జగన్ రెడ్డి స్కిల్ కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించడం అతని కక్షసాధింపు చర్యలకు పరాకాష్ట.

రెండు రెళ్లు నాలుగు అంటే జైళ్లు నోరు తెరుస్తున్నాయని శ్రీశ్రీ అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి. ఎక్కడో ఉన్న ఉత్తర కొరియా దేశంలో సాగుతున్న అణచివేతలు, నియంతృత్వ పోకడలు గురించి విన్నాం. కానీ మన రాష్ట్రంలో జగన్ రెడ్డి జమానాలో ప్రత్యక్షంగా అనుభవిస్తున్నాం. శాంతియుతంగా గాంధేయ మార్గంలో నిరసన తెలిపినా తక్షణమే కేసులు పెడుతున్నారు. ఎవరు మాకు వ్యతిరేకంగా మాట్లాడకూడదు, మమ్మల్ని ఎవరు విమర్శించకూడదని జగన్మోహన్ రెడ్డి కోరుకుంటున్నారు. విమర్శించడం, ప్రశ్నించడం అనేది పౌరుల ప్రాథమిక హక్కు, అది ప్రజాస్వామ్య మౌలిక సూత్రం. పాలకపక్షం ప్రజలకు రక్షణ కల్పించకపోగా భక్షిస్తోంది. ఎక్కడైతే భావ ప్రకటనా స్వేచ్ఛ ఉంటుందో అక్కడే ప్రజాస్వామ్యం ఉంటుంది. భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తే అది నియంతృత్వ పాలనకు దారితీస్తుంది.

జగన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం చంద్రబాబును అక్రమ కేసుల్లో ఇరికించారు. కానీ వాటికి ఆధారాలు చూపలేక న్యాయస్థానం ముందు చతికలపడ్డారు. వ్యక్తి స్వేచ్ఛను హరించే విధంగా సీఐడీ వ్యవహరించిందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ కేసులో చంద్రబాబునాయుడుకు మినహా అందరికీ బెయిల్ వచ్చింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ప్రభుత్వం ఏవిధంగా కక్షపూరితంగా వ్యవహరించింది అనేందుకు హైకోర్టు చేసిన వ్యాఖ్యలే అద్దం పడుతున్నాయి. టీడీపీ ఖాతాలకు నిధులు మళ్లించారనేందుకు ఎలాంటి ప్రాథమిక ఆధారాలను సీఐడీ సమర్పించలేకపోయింది. చంద్రబాబుపై ఇంతటి తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు దానికితగ్గ ఆధారాలను సేకరించాలి కదా? ముఖ్యమంత్రి మెప్పుపొందేందుకు సీఐడీ అత్యుత్సాహంతో చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టారు. వాస్తవాలను వక్రీకరించే క్రమంలో దర్యాప్తు సంస్థ తమ డొల్లతనాన్ని బయటపెట్టుకుంది.



మన్నవ సుబ్బారావు

స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమంలో 2లక్షల మంది విద్యార్థులు లబ్ది పొందిన విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. పలువురు నిందితుల మధ్య వాట్సప్ సందేశాలు నడిచినట్లు దర్యాప్తు సంస్థ చెబుతోందే తప్ప.. దానికితగ్గ రుజువులు చూపించలేకపోయింది. వాట్సాప్ చాట్ ఆధారంగా నగదు ఎక్కడి నుంచి వచ్చింది, లావాదేవీలు ఎందుకు జరిగాయి అనేది నిర్ధారించడం సాధ్యం కాదని సిఐడి తమ పొరపాట్లను అంగీకరించింది. శరత్ అండ్ అసోసియేట్స్ సమర్పించిన ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్టుపై సిఐడి ఎక్కువ ఆధారపడటం ఏమిటి? ఒప్పందాల్లో తేడాలు ఉంటే దానికి సిఎం ఎలా బాధ్యులు అవుతారు అని కోర్టు ప్రశ్నించడాన్ని గమనించాలి. సీమెన్స్ కు నిధుల విడుదల అంశంలో ఐఎఎస్ అధికారి సునీత కూడా భాగస్వామి అన్న విషయాన్ని కోర్టు గుర్తుచేసింది. సునీత తప్పు చేసినట్లు కానీ, ఆమెపై చర్యలు తీసుకున్నట్లు కానీ సిఐడి ఎక్కడా చెప్పలేదు. ఈ కేసులో ఉన్నతాధికారులను ఉద్దేశపూర్వకంగా సీఐడీ తప్పించింది.

నిధులు విడుదల చేయాలి అని ఆదేశించినంత మాత్రాన ఆ నిధులు పార్టీ ఖాతాకు మళ్లించారనడం సరికాదని కోర్టు పేర్కొంది. సబ్ కాంట్రాక్టర్లు తప్పులు చేస్తే దానికి ముఖ్యమంత్రి ఎలా బాధ్యుడు అవుతారన్న వాదనలతో కోర్టు ఏకీభవించింది. స్కిల్ కార్యక్రమంలో తప్పులు జరిగినట్లు కూడా నాటి అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాలేదన్న విషయాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. అక్రమాలు జరిగాయని ఆదాయ పన్ను శాఖ అధికారులు తేల్చారన్న సిఐడి.. దానికి అవసరం అయిన ఆధారాలు మాత్రం చూపలేదు. బెయిలుపై బయటకు వస్తే సాక్ష్యాలు తారుమారు చేస్తారు అనే సిఐడి వాదనను కోర్టు కొట్టేసింది. మితిమీరి షరతులు విధిస్తే.. ఎన్నికల్లో పిటిషనర్‌కు చెందిన రాజకీయ పార్టీపై, కార్యకలాపాలపై ప్రభావం పడుతుందన్నారు. హైకోర్టు తీర్పు న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని పెంచాయి. మధ్యంతర బెయిల్ వచ్చిన సందర్భంలో ప్రజలు చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారు. ఇప్పుడు బెయిల్ రావడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు ముఖ్య మంత్రి, మంత్రులు ఎలా బాధ్యులో.. సంబంధిత అధి కారులకు అంతకంటే రెట్టింపు బాధ్యత ఉంటుంది. ఒక వేళ ముఖ్యమంత్రి, మంత్రులే బాధ్యులైతే జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు ప్రతిరోజూ కోర్టు బోనులో నిలబడాలి, నెలల తరబడి జైలులో ఉండాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాల వల్ల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మాత్రమే కోర్టు బోనులో చేతులు కట్టుకుని నిలబడుతున్నారు. జగన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో 16 నెలలు జైలు జీవితం గడిపి, 10 ఏళ్ల నుంచి బెయిల్ పై ఉన్నారు. అసలు గత ఐదేళ్ల నుంచి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఇంత పెద్ద ఆర్థిక నేరగాడు ఎలా తప్పించుకు తిరుగుతున్నారు? దీనికి జగన్ రెడ్డి, ఆయన తరపున వాదిస్తున్న సుధాకర్ రెడ్డి సమాధానం చెప్పాలి.

జగన్మోహన్ రెడ్డి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై పగ, ప్రతీకారేచ్ఛల తో న్యాయస్థా నాలను వేదికగా మార్చారు. ఎలాంటి ఆధారాలు లేని కేసులు పెట్టి కోర్టుల సమయాన్ని, ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ప్రతి వ్యవస్థను నియంత్రించాలనుకుంటున్నారు. ప్రభుత్వ పత్రిక, జగన్ రెడ్డి విషపుత్రిక సాక్షిలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి రాయడం జరిగింది. హైకోర్టు తన పరిధిని దాటి తీర్పు ఇచ్చినట్లు న్యాయస్థానాలకు, న్యాయమూర్తులకు దురుద్దేశాలు ఆపాదించే విధంగా కథనాలు వండివార్చారు. హైకోర్టు కంటే ఏసీబీ కోర్టే పెద్దదనే భావన కలిగించేలా రాశారు. ఈ కేసు మెరిట్స్ పై విచారణ జరిపి బాబు పాత్రకు ఆధారాలు ఉన్నాయని ఏసీబీ కోర్టు తేల్చిచెప్పిందని కూడా సాక్షిలో ప్రచురించారు. చంద్రబాబు పాత్రపై ఆధారాలు ఉంటే హైకోర్టుకు సమర్పించాలి కదా? ఆ సాక్ష్యాలను ఎందుకు దాచి ఉంచారు? బెయిల్‌పై విచారణ జరుగుతున్న సందర్భంలో కేసు మెరిట్స్ జోలికి వెళ్లకూడదనే సుప్రీంకోర్టు తీర్పు కూడా ఉంది. హైకోర్టులో కేసు మెరిట్స్ జోలికి వెళ్లినట్లైతే సీఐడీ నిజస్వరూపం బయటపడి ఉండేది. సకల శాఖ మంత్రి సజ్జల తన స్థాయిని మరచి న్యాయమూర్తులను కించపరుస్తూ మాట్లాడారు. సాక్షి పత్రిక, సజ్జల రామకృష్ణారెడ్డి న్యాయవ్యవస్థను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికి కోర్టు ధిక్కరణే అవుతుంది. అసలు సజ్జల ఏ హోదాలో, ఏ అధికారంతో మాట్లా డారో సమాధానం చెప్పాలి. ఏఏజీ పొన్నవోలు సుధా కర్ రెడ్డి కూడా తన పరిధిని దాటి న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యం కాదా?

ప్రభుత్వ విధానాలను ఎవరైనా విమర్శించినా, వ్యతిరేకించినా, మాట్లాడినా వారిపై కేసులు పెట్టి, వారి ఆస్తులను జప్తు చేస్తామని నిస్సిగ్గుగా సీఐడీ చీఫ్ సంజయ్ ప్రకటించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి, అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టిన సంజయ్ ఆస్తులు జప్తు చేసి కేసులు నమోదు చేయాలి కదా? ప్రపంచ చరిత్రలో నియంతలు, నియంతృత్వాలు ఎక్కువకాలం మనుగడ సాగించలేదు. కానీ జగన్ రెడ్డి లాంటి నియంతలు సృష్టించిన విధ్వంసం సుదీర్ఘకాలం ఉంటుంది. జగన్ రెడ్డి ప్రతిరోజూ ప్రజాస్వామ్యాన్ని హననం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను హింసించడానికి, వేధించడానికే తన అధికారాన్ని, సమయాన్ని వెచ్చిస్తున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు న్యాయస్థానాలను ఆశ్రయించడం పరిపాటి. అందుకు భిన్నంగా ప్రతిపక్ష నేతలను వేధించేందుకు కోట్లాది రూపాయల ప్రజల డబ్బుతో న్యాయస్థానాల్లో పిల్స్ వేస్తున్నారు. సంబంధం లేని ప్రతిదానికి చంద్రబాబును బాధ్యుడుని చేస్తున్నారు. ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును వేధించడం ద్వారా వైసీపీ మరింత బలహీనపడింది. ఈ కక్షలు, కార్పణ్యాలు మాని రాష్ట్రాభివృద్ధిపై దృష్టిపెడితే బాగుంటుంది. జగన్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరవాలి. వాస్తవాలను గమనంలోకి తీసుకుని పాలన సాగించాలి. ఇట్లాంటి విధ్వంస విధానాలు కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

## సీఐడీ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు

**- జగన్ గ్యాంగ్ కోర్టు ధిక్కరణకు పాల్పడుతోంది**

**- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపాటు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): సీఐడీ వాళ్ళు తనకు నోటీసులు ఇచ్చినట్టు వైసీపీ ప్రచారం చేసిందని, సీఐడీ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్ వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రశ్నించే వారిని జైలులో పెడుతున్నారని మండిపడ్డారు. జగన్ గ్యాంగ్ కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందని ఆరోపించారు. నిత్యం 144, 30 సెక్షన్లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సీఐడీతో కలిసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తానెప్పుడు న్యాయవ్యవస్థకు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. "ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి ఎన్నిరోజులు జైలులో పెడతారు?. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే జగన్ రాష్ట్రానికి అవసరమా?. జగన్ గ్యాంగ్ దళితులపై దాడులు చేస్తోంది. రోజూ దళితులపై దాడి చేస్తోంది. ప్రజల్ని భయపెట్టి పరిపాలించాలని జగన్ అండ్ కో చూస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలు త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. యువగళం పాదయాత్ర ఈ నెల 24 నుంచి మళ్ళీ ప్రారంభమవుతుందని, మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే అసెంబ్లీలో అడుగుపెడతాను అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.


## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

**- అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదు**

**- టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు**

గన్నవరం చైతన్యథం: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు బాగుండాలి అంటే బాబు రావాలి... అని గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈరోజు ఉదయం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు స్థానిక టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు, తెలుగుదేశం అధికారం చేపట్టిన తరువాత మానిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి, మహిళలకు మహాశక్తి పథకాలు గురించి ప్రజలకు వివరించారు.

స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ప్రజలంతా నిరసిస్తున్నారని చెప్పారు. వైసీపి ఆగడాలకు త్వరలో ఫుల్ స్టాప్ పడుతుందన్నారు. అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదన్నారు. సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 2015-19 నాలుగు సంవత్సరాలలో 358 టీఎంసీలు కృష్ణా డెల్టాకు నీరు అందించి రైతులకు 45 వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చేటట్లు చేస్తే ఈ మూర్ఖత్వపు వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో పట్టిసీమను నిర్వీర్యం చేసి కావాలని పంపులను పూర్తిస్థాయిలో ఆన్ చేయకుండా కృష్ణ డెల్టాకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.



## రాష్ట్రానికి చంద్రబాబు సీఎం కావడం చారిత్రాత్మక అవసరం

**పాలకొండ నియోజకవర్గంలో నిమ్మక జయకృష్ణ ఇంటింటి ప్రచారం**

పాలకొండ (చైతన్యరథం): పాలకొండ నియోజకవర్గం, భామిని మండలం నులకజోడు, దిమ్మిడుజోల గ్రామాల్లో నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ నిమ్మక జయకృష్ణ ఇంటింటి ప్రచారం చేపట్టారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు, టీడీపీ బాండ్లను పంపిణీ చేశారు. టీడీపీ మినీ మేనిఫేస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను ప్రజలకు వివరిస్తూ 2024 ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమని, మన పిల్లల భవిష్యత్తు బాగు పడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు సీఎం కావడం చారిత్రాత్మక అవసరమని జయకృష్ణ చెప్పుకొచ్చారు.



# విభజన హామీల అమలు కోసం పార్లమెంట్‌లో అవిశ్వాసం పెట్టగలరా జగన్?

రాష్ట్ర విభజన హామీల పురోగతిపై సమీక్ష నిర్వహించి విభజన హామీలు నెవరేర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుద్దులు చెప్పారు. విభజన వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, పదేళ్లు కావొస్తున్నా ఇప్పటికీ అనేక అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయని, అప్పుల్లో ఏపికి 58శాతం, తెలంగాణాకు 42శాతం కేటాయించారని రెవెన్యూ పరంగా చూస్తే 58శాతం తెలంగాణాకు, 42 శాతం ఏపికి వచ్చిందని, పరిస్థితి ఇలా ఉంటే ఆదాయాలు ఎలా పెరుగుతాయని, పోలవరం, ప్రత్యేకహెూదా అంశాలపై సమావేశంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. విభజన వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ హామీలు ఇచ్చారని, పారిశ్రామిక, రోడ్డు రవాణా, విద్యా సంస్థల పరంగా అన్ని రకాల సదుపాయాలూ కోల్పోయామని, దీన్ని సర్దుబాటు చేస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారని, అయితే అవి అమలు కాలేదన్నారు. దీనికి కేంద్రం నుండి సమగ్ర సహకారం, సహాయం అవసరం ఉందని, దీనిపై కేంద్రాన్ని గట్టిగా కోరాలని, సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీలు ప్లాంట్ ఖచ్చితంగా వచ్చేలా చూడాలని, స్టీలు ప్లాంటుకు సమీప ప్రాంతంలో ఎన్ఎండిసి గనుల కేటాయింపు చేసేలా చూడాలని, దీనివల్ల ఫ్యాక్టరీ నిర్మాణానికి మార్గం సులభమవుతుందని, విశాఖపట్నం నుండి కర్నూలు మీదుగా రాయలసీమకు హైస్పీడు రైలు కారిడార్‌ను కోరాలని, దీనివల్ల మూడు ప్రాంతాల మధ్య రాకపోకలు అత్యంత సులభతరం అవుతాయన్నారు. వైజాగ్, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయికి పెంచుతామన్నారని, దానికి అవసరమైన సదుపాయాలు కల్పించలేదని, భోగాపురం ఎయిర్‌పోర్టుకు కనెక్టివిటీ ముఖ్యమని, దీనికి రహదారి ఏర్పాటుకు కేంద్రం ఇతోధికంగా సాయం అందించాల్సి ఉందని, ఎయిర్‌పోర్టుల భూసేకరణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి వస్తోందని, విశాఖ మెట్రో రైలు అంశాన్ని కొలిక్కి తీసుకురావాలని, ప్రైవేటు డెవలపర్ 60 శాతం భరిస్తున్నందున భూసేకరణ మినహా 40 శాతం కేంద్రం భరించేలా గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని అధికారులకు జగన్‌రెడ్డి హితబోధ చేశారు. నాలుగున్నరేళ్ల తర్వాత ఎన్నికలు రాబోతున్నాయని విభజన హామీలు గుర్తుకు వచ్చి సమీక్షలు చెయ్యడం హాస్యాస్పదం. నిజంగా సీయం జగన్ రెడ్డికి విభజన హామీలు సాధించాలన్న పట్టుదల వుంటే,రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలన్న ఉద్దేశ్యం వుంటే డిసెంబర్ 4 నుంచి జరగ బోతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం పై అవిశ్వాస తీర్మానం పెట్టగలరా జగన్ రెడ్డి? వైసీపీ నుంచి 31 మంది ఎంపీలు వున్నా తన కేసుల మాఫీకే వాడుకొంటున్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి ఉపయోగించడంలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం హెూదా కోసం,విభజన హామీలు అమలు కోసం అధికారాన్ని త్యాగం చేసి కేంద్రంపై వీరోచిత పోరాటం చేసింది.కేంద్ర ప్రభుత్వం పై పార్లమెంట్‌లో అవిశ్వాసం పెట్టి ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయాన్ని జాతీయ స్థాయిలో వెలుగెత్తి చాటింది.

నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కేసుల కోసం కేంద్ర పెద్దలకు సాగిలపడి రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసి తన ప్రయోజనాలు నెరవేర్చుకొన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళేది విభజన హామీలు అమలుకోసం అంటారు.. కానీ మొరపెట్టుకొనేది మాత్రం అదనపు అప్పులు తెచ్చుకోవడానికి అనుమతి కోసం, తన సీబీఐ,ఈడీ కేసులు,బాబాయి వివేకానంద రెడ్డి హత్య కేసులును సర్దుబాటు చేసుకునేందుకే ప్రధాని మోదీతో, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో సమావేశమవుతున్నారని ప్రజలు, రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. జగన్ కేసులు నుండి బయట పడాలి అంటే కేంద్ర పెద్దల చల్లని చూపు అవసరం. అందుకే జగన్ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం, కేసుల కోసం 31మంది ఎంపీలను కేంద్రానికి తాకట్టు పెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హెూదాతో రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు, ఉద్యోగాలు, పరిశ్రమలు వస్తాయని ఊదరగొట్టిన జగన్ రెడ్డి నేడు ప్రత్యేక హెూదాపై నాలుగున్నరేళ్లుగా కేంద్రాన్ని ఎందుకు నిలదీయలేదో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి.గత నాలుగున్నరేళ్లుగా ఒక్కసారి కూడా రాష్ట్ర విభజన సమస్యలపై ఎందుకు మాట్లాడలేదు? ఆంధ్రాకు జరిగిన అన్యాయంఇప్పుడే గుర్తుకు వచ్చిందా? ఆంధ్రాకు అన్యాయం జరిగిందని ఇప్పుడు మాట్లాడటం ఎవరిని మభ్య పెట్టడానికి? విభజన సమస్యలు రెండు రాష్ట్రాలూ పరస్పర సహాయ సహకారాలతో పరిష్కరించుకోవాలని పార్లమెంటు వేదికగా కేంద్రం చెప్పింది. తన అనుంగ మిత్రుడు కేసీఆర్‌తో స్నేహంగా మెలుగుతున్న సీఎం జగన్ విభజన సమస్యలపై ఎందుకు చర్చించ లేదో సమాధానం చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విభజన హామీలకు సంబంధించి నాలుగున్నరేళ్లలో 31 ఎంపీల మంద వుండి కూడా జగన్ ఏపీకి రావాల్సిన సంస్థల్లో ఏ ఒక్కదాన్ని కూడా తేలేక పోయినందుకు సిగ్గు పడాలి. దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, పోలవరానికి నిధులు వంటి హామీలు ఎక్కడ ఆగిపోయాయో ఇప్పటికీ అక్కడే ఉన్నాయి. సీఎం జగన్ రెడ్డి వీటిని సాధించాలనే ఆలోచన, ఆసక్తి లేకపోవడమే. ఒక వేళ కేంద్రాన్నిగట్టిగా అడిగే ధైర్యం లేదు. గట్టిగా అడిగితె కేసులు స్పీడు అవుతాయన్న భయంతో విభజన హామీలన్నీ కేంద్రాన్ని తాకట్టు పెట్టారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విభజన చట్టంలోని అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి. జగన్ అధికారంలోకి వచ్చాక పెద్ద పెద్ద పోర్టులు, సహజ వనరులయిన రాష్ట్ర సంపదను అదానీకి దారాదత్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి ఎయిమ్స్, ఐఐటీ, గిరిజన, వ్యవసాయ యూనివర్సిటీ సహా మొత్తం 11 కేంద్ర ప్రభుత్వ సంస్థలను తీసుకు వచ్చింది. వీటితో పాటు పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం కోసం రూ.21,154 కోట్లు తీసుకొచ్చి ఖర్చు పెట్టింది. తెలంగాణలో ఉన్న 7 పోలవరం ముంపు మండలాలను ఏపీ లో భాగం చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించింది. విభజన సమస్యలపై జగన్ నిర్లక్ష్య వైఖరితో పోలవరాన్ని బ్యారేజీ గా మారుస్తున్నారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల ఆస్తులు, నిధుల పంపిణీ, ఉద్యోగుల విభజన వంటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే వున్నాయి. షెడ్యూల్ 9లో పేర్కొన్న 91సంస్థలకు గానూ 44సంస్థల విభజన మాత్రమే పూర్తయింది. విభజన చట్టంలోని పార్ట్ 9లో సెక్షన్ 84 నుంచి 91 వరకు నదీ జలాల నిర్వహణకు సంబంధించిన సమస్యలు కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి.రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన చట్టబద్ధ హామీలుయిచ్చి పదేళ్ళు అవుతున్నా ఇవి ఆచరణకు నోచుకోక పోవడానికి కారణం జగన్ కేంద్రానికి సాగిల పడటమే. తనపై ఉన్న అక్రమాస్తుల కేసులు కోర్టుల్లో విచారణకు రాకుండా, మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాశ్ రెడ్డి అరెస్టు కాకుండా ఎప్పటికప్పుడు ఢిల్లీస్థాయిలోమేనేజ్ చేసుకోవడం కోసమే అధికారంలోకి వచ్చినట్టు వుంది తప్ప కేంద్రంపై వత్తిడి తెచ్చి విభజన హామీల అమలుకు కృషి చేసి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినట్లు లేదని ప్రజలే అంటున్నారు. రాష్ట్రానికి కొత్తగా ఆస్తులు సమకూర్చడం ఎలాగూ చేతగాక పోగా ఉన్న ఆస్తులను కూడా స్వప్రయోజనాల కోసం అదానీ, అంబానీలకు కట్ట బెట్టడం ఏమిటి? ఎన్నికలు దగ్గరపడుతుండ డంతో విభజన హామీలంటూ జగన్నాటకం మొదలు పెట్టారు. విభజన వల్ల ఏపీకి అన్యాయం జరిగిందంటూ విభజన హామీల రాగం తీస్తున్నారు జగన్ రెడ్డి. ఢిల్లీలో కేంద్ర హెూంశాఖ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల సీఎస్‌లు ఇతర అధికారులు విభజన సమస్యలపై సమావేశమవ్వడం చూస్తుంటే, ఎన్నికలు వస్తున్నాయని ప్రజలను మాయ చేసి ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే ఢిల్లీలో ఈ సమావేశం నిర్వహించారన్న అనుమానాలు వస్తున్నాయి.

నాలుగున్నరేళ్లుగా ప్రత్యేక హెూదా అంశంగానీ, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, విద్యా సంస్థకు నిధులు కేటాయించక పోయినా, అరకొర నిధులే విదిలించినా, విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, రాజధాని నిర్మాణం నిధులు ఇవ్వక పోయినా ,రాష్ట్రంలోని విశాఖ, విజయవాడ మెట్రోరైళ్ల నిర్మాణానికి ఎలాంటి కేటాయింపులు లేవు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ, విజయవాడ మెట్రోరైళ్ల నిర్మాణం కేంద్రం దయాదాక్షిణ్యమేమీ కాదు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన చట్టబద్ధ హామీలుయిచ్చి పదేళ్ళు అవుతున్నా ఇవి ఆచరణకు నోచుకోవడంలేదు. రైల్వేలైన్లు అనేకంపెండింగ్‌లో ఉన్నాయి. కొన్నిరైల్వే లైన్లు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలు లేవు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వేజోన్ ఏర్పాటుపై కూడా ఎలాంటి ప్రస్తావన చేయలేదు. కావునా నిజంగా ప్రతిపక్షంలో వున్నప్పుడు విభజన హామీలు పై చెప్పిన మాటలకు కట్టుబడి వుంటే అమలు చెయ్యమని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ఎందుకు నిలదీయడం లేదు?నేడు చేతల్లో చూపకుండా ఉత్తిత్తి సమీక్షలు ఎందుకు? విభజన హామీల పై గట్టిగా నిలదీస్తే మీ ఆర్థికనేరాల కేసుల విచారణ స్పీడు అవుతుందన్నభయంతో మోడీ కాళ్ళ మీద పడుతున్నారా? కేంద్రం మెడలు వంచి హెూదా తేవడం మాటఎలా వున్నా ప్రధాని ముందు మెడలు వంచి ఎందుకు నిలబడుతున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కావునా నిజంగా సీయం జగన్ రెడ్డికి విభజన హామీలు సాధించాలన్న పట్టుదల వుంటే,రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలన్న ఉద్దేశ్యం వుంటే డిసెంబర్ 4 నుంచి జరగ బోతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం పై అవిశ్వాస తీర్మానం పెట్టగలరా జగన్ రెడ్డి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ?

## చంద్రబాబుతోనే భవిష్యత్తకు గ్యారెంటీ


**- తెనాలిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఆలపాటి రాజేంద్రప్రసాద్**



తెనాలి (చైతన్యరథం): చంద్రబాబుతోనే ప్రజల భవిష్యత్తుకుగ గ్యారెంటీ ఉంటుందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం తెనాలి పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ – బాబు ష్యూరిటీ బాండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలు, పథకాల గురించి ప్రజలకు వివరించారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టోను రూపొందించారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సి అవసరం ఉందన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ప్రతి ఇంటిపై ధరలు, పన్నుల భారాలు మోపి వైసీపీ ప్రభుత్వం తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. సంక్షేమ పథకాల్లోనూ కోతలు కోస్తూ పేదల కడుపు కొట్టారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు చంద్రబాబును గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీతోనే రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల గిరిజనుల సంక్షేమం సాధ్యమని ఆలపాటి స్పష్టం చేశారు.

## వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

**శ్రీకాకుళంలో టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ - 100 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక**



శ్రీకాకుళం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లాలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే జరిగే నష్టాలను ఇంటింటికి వెళ్లి వివరించి కరపత్రాలను అందజేశారు. టీడీపీ మేనిఫెస్టోను పార్టీ నాయకులు వివరించారు. శివారు భూములకు నీరందివ్వలేని అసమర్థ ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. పెద్దబొడ్డపాడు, సీతాపురం గ్రామాల్లో బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లుగా శివారు ప్రాంత భూములకు వంశధార నీరందించ కుండా రైతులను మంత్రి అప్పలరాజు మోసం చేశారన్నారు. మంత్రిగా ఉండి రైతులను ఆదుకోకుండా తన అసమర్థతను ఇతరులపై నెట్టడం దారుణమన్నారు. దీనికి ప్రజలు గమనించాలని సూచించారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బెండిగెడ్డపై లిఫ్టు ఇరిగేషన్ చేపట్టి పెద్దబొడ్డపాడు, కొండవూరు, బెండి రైతులను ఆదుకుంటామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్‌చేశారని, అయినా ఒక్కఆరోపణ నిరూపించలేకపోయారన్నారు. ఈనెల 29 తరువాత చంద్రబాబు ప్రచారంలోకి వస్తారని, దీంతో వైసీపీకి గడ్డుకాలం తప్పదన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష మాట్లాడుతూ గౌతు, కింజరాపు కుటుంబాలు ఆధ్వర్యంలోనే నియో జకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు. ఎంపీనిధులతో అన్ని నియోజకవర్గాల్లో పనులు జరుగుతున్నా పలాసలో మంత్రి అప్పలరాజు ఎంపీ ల్యాడ్ నిధులతో పనులు చేపట్టకుండా అధికారులను భయపెట్టి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చివరకు టీడీపీ వారితో ఎవరు మాట్లాడినా వారి ఉద్యోగాలు తొలగిస్తుండడం దారుణమన్నారు.

### 100 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

మణిగాం తాతయ్య, దుంపల వల్లభ, టి.గోపాలరావు ఆద్వర్యంలో ఉప్పాడ కృష్ణారావు, మాజీ సర్పంచ్ పంది రామారావు, గొల్లపల్లి ధర్మారావు, తమ్మినాన కృష్ణారావు, దుంపల తిరుపతిరావు, తమ్మినాన నరసింహమూర్తి తదితర 100 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి ఎంపీ రామ్మోహన్, శిరీష పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, దువ్వాడ హేంబాబు చౌదరి, జి.వసంతరావు, పుచ్చ ఈశ్వరరావు, దువ్వాడ జయరాం చౌదరి, కణితి సురేష్, సూరాడ మోహనరావు, అర్సవెల్లి ఉమామహేశ్వరరావు, మణిగాం మార్కం దేయ, బెండి జగదీష్, నెయ్యిల సూర్యనారాయణ, కోనేరు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య కటుంబ సభ్యుల

# ఓట్లు తొలగించడం దుర్మార్గం

- మైలవరంలో ఒకే వ్యక్తి పేరుతో 13 ఓట్లు
- రాష్ట్రంలో పరిస్థితి అందోళనకరంగా ఉందన్న దేవినేని ఉమా



**ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం):** విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో ఓట్ల అవకతవకలపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశానికి జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య కుటుంబ సభ్యుల ఓట్లను తొలగించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మాజీ ప్రజా ప్రతినిధుల ఓట్లనే తొలగిస్తే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటో... రాష్ట్రంలో పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో ఈ ఘటన తెలియజేస్తుందన్నారు. దేశానికి జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య కుటుంబ సభ్యుల ఓట్లను జగన్‌రెడ్డి తొలగించారని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే ఓటర్ల లిస్టులో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. గొల్లపూడిలో పింగళి వెంకయ్య మనమరాలు ఛాయాదేవి ఓటును, వారి కుమారుడు సత్యనారాయణమూర్తి ఓట్లను తీసేశారు. గొల్లపూడి గ్రామానికి ఐదేళ్లుగా సర్పంచ్‌గా పనిచేసిన సాధనాల వెంకటేశ్వరమ్మ భర్త ప్రసాద్ ఓటును, ఐదేళ్లు ఎంపీటీసీగా పనిచేసిన సాధనాల కిరణ్ ఓటును కూడా తొలగించారని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలోనే ఓటర్ల లిస్టులో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో ఓటర్లలో లిస్టులో జరుగుతున్న అరాచకానికి ఇవి ప్రత్యక్ష ఉదాహరణలు అని పేర్కొన్నారు. బండారు యుగంధర్ ఒకే వ్యక్తికి మైలవరం నియోజకవర్గంలో 13 ఓట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకే ఓటును పక్కపక్క నియోజకవర్గాల్లో చేర్చి ఓట్లను రీసైక్లింగ్ విధానంలో భారీగా దొంగ ఓట్లను చేర్చారు. ఈ అవకతవకలపై అధికారులకు అనేక ఫిర్యాదులు చేసిన ఏమాత్రం చర్యలు తీసుకోకుండా వాటిని రిపీట్ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ సాను భూతిపరులు శ్రేయోభిలాషుల ఓట్లను తొలగిస్తు న్నారు. సంబంధిత అధికారులను అడిగితే మాకు తెలియదని సమాధానం చెబుతున్నారు. ఓట్ల లిస్ట్ మొత్తం వాలంటీర్ ల చేతిలో పెట్టారని, బి ఎల్ వోలు, తహసీదారులు ఏఈఆర్‌ఓలు నిస్సహా యులుగా మారారన్నారు.

జిల్లా కలెక్టర్ మౌనం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని, ఐఏఎస్ ధనుంజయరెడ్డిని పెట్టుకుని తాడేపల్లి కొంప నుంచి ఇష్టానుసారంగా చేస్తున్న ఈ పాపాలపై చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి మౌనం ప్రజాస్వామ్యానికి ప్రమాదగంటిక చీఫ్ సెక్రటరీగా పనిచేసిన అజయ్ కల్లం రెడ్డి ఈ తప్పుడు పనులను ప్రోత్సహి స్తున్నాడు. 175 కు 175 గెలవాలని దుర్మార్గపు ఆలోచనతో ఈ దుర్మార్గులంతా కలిసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ తప్పుడు పనులు చేస్తున్నారని దేవినేని ఉమా ధ్వజమెత్తారు. తక్షణమే తొలగించిన ఓట్లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

## టీడీపీ కురుబ సాధికార కమిటీ కన్వీనర్‌గా చంద్రశేఖర్ నియామకం

**- పార్టీ గెలుపుకు కృషి చేస్తానని వెల్లడి**

**గుంతకల్లు (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ కురుబ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్‌గా గుంతకల్లు పట్టణానికి చెందిన కురుబ చంద్రశేఖర్‌కు రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కురుబ చంద్రశేఖర్ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీలో తనపై మరింత బాధ్యత పెంచారని... కురుబలను రాజకీయంగా చైతన్యపరచి టీడీపీ విజయానికి పనిచేసే విధంగా చైతన్యవంతం చేస్తానని అన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకంకు సహకరించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులుకి, గుంతకల్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ కి, రాష్ట్ర కన్వీనర్ గంగులకుంట రమణకి, బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి నాగరాజుకి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్యకి, టీఎన్ టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్రకి, రాష్ట్ర డైరెక్టర్లు కురుబ నారాయణస్వామి, రాగే మురళి, రాగే యల్లప్ప, నీళ్ల పాల రాజగోపాల్ టిడిపి జిల్లా నాయకులు పులగుంటపల్లి పాల మల్లికార్జున ,దండువారిపల్లి బండి ఆదినారాయణ, చదుల్ల నారాయణస్వామి, బీరప్ప, కోరే విశ్వనాథ్, లోలూరు నారాయణస్వామి, రుద్రంపేట సుధాకర్ తదితరులకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



## చంద్రబాబు నమ్మిన గాంధీ సిద్దాంతం

# "సత్యమేవ జయతే " గెలిచింది- వైసీపీ దుష్ట చతుష్టయం ఓడింది

**- టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు వెల్లడి**




**కర్నూలు (చైతన్యరథం):** సిల్క్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు సాధారణ బెయిల్ రావడం హర్షించదగ్గ విషయమని మాజీ ఎమ్మెల్సీ బి.టి నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు తాను నమ్మిన గాంధీ సిద్ధాంతమే ఆయనను కాపాడిందన్నారు. చంద్రబాబు కేసులో సత్యం జయించిందన్నారు. వైసీపీ దుష్ట చతుష్టయం ఓడిపోవడం ఖాయమనే విషయం తాము ముందు నుంచి చెబుతూనే ఉన్నామన్నారు. హైకోర్టు తీర్పుపై వైసీపీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. లేని అవినీతిని చంద్రబాబుకు అంటగట్టేందుకు సీఐడీ అధికారులు, ప్రభుత్వ న్యాయవాదులు దేశం మొత్తం మీడియా సమావేశాలు పెట్టి ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఈ కేసులో ఎటువంటి ప్రాథమిక ఆధారాలు లేవని హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోడుమూరు ఇన్ ఛార్జ్ అకెపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి వై. నాగేశ్వరరావుయాదవ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని, కానీ ప్రభుత్వం మాత్రం తప్పుడు కేసులతో 53 రోజుల పాటు జైల్లో ఉంచిందన్నారు. సి.ఐ.డి అధికారులు సరైన సాక్ష్యాధారాలు చూపించలేకపోవడంతో ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ వచ్చిందన్నారు. తప్పుడు ఆధారాలు సృష్టించి కోర్టులను సైతం వైసీపీ ప్రభుత్వం తప్పుదారి పట్టించిందని, ఏనాటికైనా న్యాయం గెలుస్తుందనే ఉద్దేశంతో తాము ఉన్నమని, కోర్టులపై గౌరవంతో చంద్రబాబు ఇన్నాళ్లు వేచిచూశారని అన్నారు. చంద్రబాబు హయాంలో ఏర్పాటు చేసిన సిల్క్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ఎంతో మంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. కానీ అందులో వైసీపీ ప్రభుత్వానికి అవినీతి కన్పించడం దుర్మార్గమన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న జగన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలతో ప్రజల్లో టీడీపీకి మంచి గుర్తింపు వచ్చిందని, కాబట్టే వాటిని అడ్డుకునేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని బీటి నాయుడు వ్యాఖ్యానించారు.

## నారా లోకేష్ సహకారంతో 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

- స్త్రీ శక్తి సంక్షేమం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్
- శిక్షణ పొందిన "33"వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ
- కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేసిన నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం నాయకులు



**మంగళగిరి (చైతన్యరథం):** మహిళలు ఆర్థికంగా ఎదగలనేదే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లక్ష్యమని మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో మంగళవారం నియోజకవర్గ తెలుగు మహిళలు సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 33వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ మహిళల్లో ఎనలేని ఆత్మస్థైర్యాన్ని నింపి వారి కుటుంబ అవసరాల కోసం అదనపు ఆర్థిక లాభాలను ఎలా గడించాలో అనే విషయంలో నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం వారికి ఆసరాగా నిలుస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను నాలుగింతలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేవని అన్నారు.

టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, అమ్మకు వందనం కింద రూ.15వేలు, ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ కార్యదర్శి సింహాద్రి బేబీ రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

**- బి.టెక్ రవితో అడుగేద్దాం కార్యక్రమంలో పాల్గొన్న మారెడ్డి జయభరత్ రెడ్డి**

**పులివెందుల (చైతన్యరథం):**రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని మారెడ్డి జయభరత్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలోని తొండూరు మండలం, తొండూరు గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ, టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి తనయుడు మారెడ్డి రామ్ రెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, తొండూరు మండల టీడీపీ నాయకులు టీడీపి కార్యకర్తలు ,పాల్గొనడం జరిగింది.



# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ!

- అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదు
- బాపులపాడు మండలంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



గన్నవరం (చైతన్యరథం): చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి:.. భవిష్యత్తు బాగుండాలి అంటే బాబురావాలి... అని గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం ఉదయం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశంపార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు స్థానిక టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. తెలుగు దేశం అధికారం చేపట్టిన తరువాత మ్యానిఫెస్టో ప్రకారం యువతకు ఉపాధి, మహిళలకు మహాశక్తి పథకము ద్వారా ఏడాదికి ఒక్కొక్కరికి రూ.18వేలు చొప్పున ఐదేళ్లకు రూ.90,000 తల్లికి వందనం ద్వారా ప్రతి తల్లికి ఏడాదికి 15,000 రూపాయలు, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయలు, పిల్లలకు భవిష్యత్తు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కిస్తామన్నారు. ఎలాంటి ఆధారాలు లేక పోయినా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ప్రజలంతా నిరసిస్తున్నారని చెప్పారు. వైసిపి ఆగడాలకు త్వరలో ఫుల్ స్టాప్ పడుతుందన్నారు. అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలకు భయపడేది లేదన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం రంగన్నగూడెం తెలుగు యువత నూతన కమిటీ ఆధ్వర్యంలో యార్లగడ్డ వెంకట్రావును దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. గ్రామంలో గుండెకు సంబంధించిన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలు కైతేపల్లి రంగారావు, కొలుసు కృష్ణలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున యార్లగడ్డ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు, మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజే శ్వర రావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, జిల్లా యువత నాయకులు మందాడి రవీంద్ర, గుండెపూడి నితీష్ కుమార్, గ్రామ యువత అధ్యక్షులు కొలుసు వెంకట రాంబా బు, గ్రామ టిడిపి నాయకులు కసుకుర్తి వేణుబాబు, కనకవల్లి శేషగిరిరావు, మందపాటి రాంబాబు, పల్లగాని వీరాంజనేయులు, మరీదు తిరుపతిరావు, బెజవాడ వెంకట కృష్ణారావు, దోమవరపు బాబురావు, కనకవల్లి యాకోబు, కసుకుర్తి అర్జున రావు, పుసులూరి పూర్ణ వెంకట ప్రసాద్, నెరుసు తాతయ్య, కసుకుర్తి కృష్ణ కిషోర్, ఆలపాటి రాంబాబు, కొలుసు రాంబాబు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరిగా లక్ష మందితో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాటామంతి

- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా కుటుంబ సభ్యులతో కార్యక్రమం
- సహకరించాలని కార్యకర్తలకు పిలుపు



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు గ్రామీణ నియోజక వర్గంలో.. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ఒక్కడే 33 రోజుల పాటు ఒంటరిగా లక్ష మందితో మాటామంతి' అనే కార్యక్రమం.. ఈ నెల 25న (నవంబరు 25) ఫతేఖాన్ పేట నుంచి ప్రారంభి స్తున్నట్లు విలేరుల సమావేశంలో శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా.. తన కుటుంబ సభ్యులు పాల్గొంటారని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. తన సతీమణి సుజిత అదే రోజున.. ఉప్పుటూరు గ్రామం నుంచి ఈ కార్యక్ర మంలో పాల్గొంటుందన్నారు. తన ఇద్దరుర్ద కుమార్తెలు.. హైందవి, వైష్ణవి కొండూరుపాడు, దొంతాలి నుంచి ప్రారంభిస్తారని తెలియజేశారు. ఇందుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఎలాంటి ఫ్లెక్సీలను కట్టవద్దని కోటంరెడ్డి కోరారు. ఎలాంటి హంగులు ఆర్భాటాలు లేకుండా సాగే ఈ కార్యక్రమానికి.. టీడీపీ కార్యకర్తలు, అభిమానులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యుల సహకారంతో చేస్తున్నా ఈ కార్యక్రమానికి... నియోజకవర్గ ప్రజలందరూ దీవించాలని కోరుకున్నారు.

## దొంగే దొంగ.. దొంగ.. అని అరిచినట్లుంది సజ్జల వ్యవహారం

- వ్యక్తిగత డేటా చోరీ చేసి భారీగా ఓట్లు తొలగించారు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజల వ్యక్తిగత సమాచారం చౌర్యంలో అడ్డంగా దొరికిన వైకాపా దొంగలే ఇప్పుడు దొంగ దొంగ అని అరుస్తున్నారంటూ జగన్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే ' అన్నమాట సజ్జల, వైకాపా తీరుకు అతికినట్లు సరిపోతుందని మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ఐప్యాక్ ద్వారా జగన్ ప్రభుత్వం ఏం చేస్తుందో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమని వ్యాఖ్యానించారు. ఇవాళ రాష్ట్రంలో ప్రజల పుట్టుమచ్చలు తప్ప అన్ని వివరాలు వైకాపా వాలంటీర్ల ద్వారా సేకరిస్తోందని అన్నారు. వాటి ఆధారంగా ప్రతి నియోజకవర్గంలో భారీగా ఓట్లు తొలగించారని, ఎంతోమందికి సంక్షేమ పథకాలు నిలిపివేశారని మండిపడ్డారు. డౌటా చౌర్యం, బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం, హామీలపై సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ చిలకలూరిపేటలోని నివాసంలో బుధవారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. విపక్షాల మద్దతుదారులు, సానుభూతిపరులు, ఓట్లు వేలకొలదీ తొలగిస్తున్నారని.. భారీ సంఖ్యలో దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయంలో వైకాపా చెప్పినట్లల్లా ఆడినందుకు అధికారులూ సస్పెండ్ అయ్యారని చెప్పారు. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. ఎన్నికల సంఘం వద్ద గుట్టలుగా ఫిర్యాదులు ఉన్నాయి. మరోవైపు ప్రజల వ్యక్తిగత సమాచారంతో పాటు వారి బ్యాంకుఖాతాల వివరాలన్నీ కూడా జగన్ ఐప్యాక్ గుప్పిట్లో పెట్టారని దుయ్యబట్టారు. ఇలాంటి చరిత్ర పెట్టుకుని అసలు సజ్జల ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారు. నిజాలు ఎవరికి తెలియవూ అని తెలుగుదేశం పార్టీపై బురదజల్లాలని చూస్తున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంకుశ విధానాలతో ఇప్పటికే ప్రజల్లో పూర్తిగా వైకాపా ప్రభుత్వం గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది. ఏ సర్వే చూసినా ఓటమి సంకేతాలే భయపెడుతున్నాయి. ఈ భయంలోనే విపక్షాలపై, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీపై బురద జల్లాలి అని తాడేపల్లి ప్యాలెస్‌లో కొత్త కుట్రలు పన్నుతున్నారు. అందుకు అనుగుణంగా సకల శాఖల మంత్రి సజ్జల చిలకపలుకులు పల్లెవేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారంటీతో వైకాపాకు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. ఇకనైనా వైకాపా బ్యాచ్ తీరు మార్చుకోకపోతే వారు రాష్ట్ర రాజకీయాల నుంచి పూర్తిగా కనుమరుగు కావడం తథ్యమన్నారు.

## తిరుమలలో ప్రైవేట్ హోటల్స్ దోపిడీని అరికట్టండి

- టూరిస్ట్ హోటల్స్ ను టీటీడీ ప్రోత్సహించాలి
- ప్రైవేట్ హోటల్స్ లో ధరల పట్టిక ప్రదర్శించండి!
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్




చిత్తూరు (చైతన్యరథం): ఏడుకొండల వాడి దర్శనానికి సుదూరప్రాంతాల నుంచి వచ్చే కోట్లాది మంది యాత్రికుల సౌకర్యార్థం టీటీడీ ఆధ్వర్యంలో టూరిస్ట్ హోటల్స్‌ను ఏర్పాటు చేసి... ప్రైవేట్ హోటల్స్ దోపిడీని అరికట్టాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరిప్రసాద్ డిమాండ్ చేశారు. భక్తుల నుండి ప్రైవేట్ హోటల్స్ దోపిడీకి అడ్డూఅదుపు లేకుండాపోయిందని కనీసం ధరలు పట్టిక కూడా ప్రదర్శించకుండా తిరుమలలో ప్రైవేట్ హోటల్స్‌లో దోపిడీ విచ్చలవిడిగా చోటుచేసుకుంటుందన్నారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి సవాళ్లు, ప్రతి సవాళ్లు విసరడంలో చూపించే శ్రద్ధ పేద భక్తులకు నాణ్యమైన భోజనం అందించడంలో చూపించాలన్నారు. తిరుమలలో రాష్ట్ర పర్యాటకశాఖకు కేటాయించిన "నారాయణగిరి పెద్ద క్యాంటీన్" "అన్నమయ్య భవన్ లోని క్యాంటీన్" అలాగే తిరుమల బస్టాండ్ లోని "శ్రీ బాలాజీ జనతా క్యాంటీన్" లను నెలవారి అద్దె చెల్లించేలా పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ROC NO.TTD –81021(31)/22/23 ఉత్తర్వుల ప్రకారం అనుమతులు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇంకా భక్తులకు టూరిజం హోటల్స్‌ను అందుబాటులోకి తీసుకురాక పోవడంలోని ఆంతర్యం ఏమిటి? సప్తగిరి ప్రసాద్ ప్రశ్నించారు. తిరుమలలో రాష్ట్ర పర్యాటక శాఖకు టీటీడీ కేటాయించిన హోటళ్లను "ప్రైవేటు" వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచన,లోపాయి కారి ఒప్పందం ఏదైనా జరుగుతుందా అన్న అనుమానాలు భక్తులలో కలుగుతున్నాయని, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చిత్తూరు జిల్లా వాసి నెలలో అనేక పర్యాయాలు శ్రీవారి దర్శనం కోసం తిరుమల కొండకు వెళ్తూ ఉంటారు... తిరుమల కొండపై టూరిజం శాఖకు కేటాయించిన హోటల్స్ భక్తులకు అందుబాటులోకి తీసుకురాకుండా జరుగుతున్న ఆలస్యంపై దృష్టి పెట్టి వెంటనే టీటీడీ,పర్యాటక శాఖ ఎండి ఇతర అధికారులతో చర్చించి హోటల్ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేసి సత్వరం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు! తిరుమలలోని "తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన" పథకానికి కొనుగోలు చేస్తున్న బియ్యం ఇకపై ప్రత్యక్షంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ "మిల్లర్ల" నుంచి కొనుగోలు చేస్తామని ఆర్భాటంగా బహిరంగ ప్రకటన చేసిన టీటీడీ అధికారులు నెలలు గడుస్తున్నా ఆచరణలోకి తీసుకురాకపోవడంపై పలు అనుమానాలు కలుగుతున్నా యన్నారు! తిరుమల శ్రీవారి ప్రసాదాలలో నిత్య అన్నదాన పథకాలలో వినియోగించే ముడి సరుకులను టెండర్ల ద్వారా కాంట్రాక్టర్ల ద్వారా కొనుగోలు చేయడంతో అనేక పర్యాయాలు నాసిరకంగా సరఫరా చేస్తున్నారని టీటీడీ వారు తిరస్కరించడం వాస్తవం కాదా? నాసిరకం ముడి సరుకులను టీటీడీ కి సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లను "బ్లాక్ లిస్టు"లో పెట్టి జరిమానా విధించా లన్నారు! టీటీడీకి నాసిరకం ముడి సరుకులు సరఫరా కారణంగా శ్రీవారి ప్రసాదాలలో నాణ్యత లోపిస్తున్నదని శ్రీవారి ఆదాయానికి గండి కొడుతున్నారని భక్తులు అనేక పర్యాయాలు "డయల్ యువర్ ఈవో" కార్యక్రమంలో విన్నవించడంతో స్పందించిన టీటీడీ అధికారులు నేరుగా మిల్లర్ల నుంచి కొనుగోలు చేస్తామని ప్రకటించిన మాటలు నీళ్ల మూటలుగా మిగిలిపోయాయన్నారు.

## హేమలత ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



సత్యవేడు (చైతన్యరథం): నాగలాపురం మండలంలో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తెలుగు దేశం – ఇంటింటికీ హెలన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యవేడు తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే హేమలత ఆధ్వర్యంలో నాగలాపురం మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జి ఎండీ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పార్తిభన్ సమక్షంలో బూత్ ఇంచార్జిలు గ్రామంలోని సీనియర్ నాయకులు సామన్వయంతో ఇంటింటికి హెలన్ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం కొట్టకాడు గ్రామంలో ప్రారంభించి, అనంతరం ప్రజావేదికతో ముగింపు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు మణికంఠ , పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు,యూనిట్ ఇంచార్జి జాన్సన్, చాన్ బాషా, మత్తయ్య, గ్రామ అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి ఉదయ, తెలుగు దేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాసేవకే పునరంకితమైన డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు

**- డాక్టర్ ఎమ్మెస్సెస్ ఉన్నత ఆశయాలు, లక్ష్యాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలి**

**- టీడీపీ కార్యాలయంలో డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు 22వ వర్ధంతి సభ**

**మంగళగిరి (చైతన్యరథం):** స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఎమ్మెస్సెస్ నిస్వార్థ సేవలందించడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు 22వ వర్ధంతి సభ మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి అధ్యక్షతన బుధవారం జరిగింది. మొదట టీడీపీతో పాటు అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు బస్టాండు సెంటరులో ఉన్న డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల దండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహానికి నివాళులు అర్పించి వర్ధంతి సభలో పలువురు నాయకులు ప్రసంగించారు. డాక్టర్ కోటేశ్వరరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన మంగళగిరి నియోజకవర్గంలో చేసిన సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఉన్న జబ్బులు నయం చేయాలంటే రాజకీయం కావాలనే దృక్పథంతో రాజకీయాల్లో అడు గుపెట్టిన ఎమ్మెస్సెస్ పేదల సంక్షేమానికి పాటుపడుతూనే మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. డాక్టర్ ఎమ్మెస్సెస్ ఉన్నత ఆశయాలు, లక్ష్యాలను ప్రతి ఒక్కరూ పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అత్యధిక మందికి ఇళ్ల స్థలాలు, వృత్తిపరమైన రుణాలు అందించిన ఘనత ఎమ్మెస్సెస్‌దే అని అన్నారు. అనేక మందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దారన్నారు. పేదలకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలని ఆశించిన కోటేశ్వరరావు 1104 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకే రోజున రాష్ట్రమంతటా ఏర్పాటుచేసి ప్రపంచంలోనే ఒక చరిత్రను సృష్టించినట్లు తెలిపారు. ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారిగా విజయవాడలో ఎన్టీఆర్ మెడికల్ యూనివర్సిటీని నెలకొల్పి రికార్డు సృష్టించారని చెప్పారు. చనిపోయి 20 సంవత్సరాలైన అందరి హృదయాలలో చిరస్మరణీయుడిగా, చిరంజీవిగా ఉన్న వ్యక్తి ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలకోసం, ఎన్టీఆర్ ఆశయాల కోసం ఏ విధంగా అయితే డాక్టర్ ఎమ్మెస్సెస్ పనిచేసారో మనం కూడా అదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో నారా లోకేష్ ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించడం ద్వారానే డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావుకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు.

జనసేన నాయకులు మాట్లాడుతూ డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని కొనియాడారు. ఎల్లప్పుడు రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికే కృషి చేశారన్నారు. కృష్ణాజలాలను మంగళగిరికి తీసుకురావడానికి కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. ఎంతో నిబద్ధతతో నియోజకవర్గ ప్రజల కోసం పరితపించిన వ్యక్తి ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజానీకానికి ఉచిత వైద్యం అందిస్తే బాగుంటుందని ఆరోగ్య శాఖ మంత్రిగా అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకువచ్చినట్లు చెప్పారు. జగన్ రెడ్డి వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని రాజకీయ ప్రత్యర్థులపై, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శించారు. దాడులు చేయడం, అందిన కాడికి దోచుకోవడం వంటి విధ్వంసకర పాలన తప్ప ఏ ఒక్క వర్గానికి చెందిన ప్రజలకు మేలు చేసిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు వ్యక్తి కాదు గొప్ప శక్తి అని వ్యాఖ్యనించారు. ఎవరినైనాఆకట్టుకునే గుణం ఉన్న వ్యక్తి అని, మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేసుకున్న వ్యక్తి డాక్టర్ ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అని పేర్కొన్నారు. ఎల్లప్పుడు నిజాయితీతో జీవించాలని చెప్పేవారని అన్నారు. ఆయన





ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక బూతులతో తిట్లతో అసభ్యమైన పదజాలంతో కొత్త సంస్కృతికి తెరలేపారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, సీపీఐ, సీపీఎం నాయకులు, టీడీపీ రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళ విభాగం, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి



**- ఓటరు జాబితాలో అవకతవకలకు పాల్పడిన బీఎల్‌వోలపై చర్యలు తీసుకోవాలి**

**- కొత్త ఓట్లు నమోదుపై యువతకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలి**

**అనకాపల్లి (చైతన్యరథం):** ఓటరు జాబితాలో తప్పులను సరిచేయాలని, దొంగ ఓట్లను తొల గించాలని జిల్లా ఎన్నికల అధికా రులకు మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. అనకాపల్లి నియోజకవర్గం లో ఓటరు జాబితాలో 4వేలపైగా ఉన్న మరణించిన, డబుల్, దొంగ ఓట్లపై విచారణ జరిపి వెంటనే తొలగించాలని సత్యనారాయణ కోరారు. ఇంటింటి సర్వేలో ఓటరు జాబితాలో అవకతవకలకు పాల్పడిన బీఎల్ వోలపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు జరిపిన హెచ్ టూ హెచ్ ఓటరు సర్వేలో వచ్చిన అభ్యంతరాలు, పిర్యాదులు సరిచేయడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వేలాది దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉండడం దారుణమన్నారు. ఓటరు జాబితాలో తప్పులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని అన్నారు. కొత్త ఓట్లు నమోదుపై యువతకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక డ్రైవ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం అనకాపల్లి నియోజకవర్గంలోని ఓట్ల జాబితాల్లో తప్పులపై జిల్లా ఎన్నికల సూపరిడెంట్ లక్ష్మీ, ఏవో శ్రీనివాస్రావులకు ఆయన పిర్యాదు చేశారు. కొంతమంది బీఎల్ వో లు వాలంటీర్లు సహాయంతో మరణించిన వారి పేర్లను కూడా జాబితాలో చేర్చారని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనకాపల్లి జిల్లా అధికారులు తుంగలోకి తొక్కి, వాలెంటీర్లతో కలిసి ఎన్నికల ప్రక్రియ చేస్తున్నారని ఆరోపించారు.

బూత్ లెవెల్ అధికారులుగా పనిచేస్తున్న కొంతమంది సచివాలయం సిబ్బందికి అవగాహన లేకపోవడం వలనే ఓటరు డ్రాఫ్ట్ రోల్‌లో తప్పులు తడకగా ఉన్నాయని ఆరోపించారు. ఓటరు జాబితాలో ఒక్కరికీ రెండు, మూడు నియోజకవర్గాలలో వారికి ఓట్లు ఉన్నాయని, అలాంటివి గుర్తించడంలో మండల ఎన్నికల అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు. కొన్ని గ్రామాలలో ఒకే కుటుంబంలో ఓట్లు రెండు పోలింగ్ కేంద్రాల్లోకి చేరాయని అంటువంటి ఓట్లను సరిచేయలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చికూర రాము, తలారి కాశీ నాయుడు, తలారి లక్ష్మి ప్రసాద్, కరణం రమణ, ఆళ్ళ జగన్, కర్రి వర తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు ఇక మిగిలింది నాలుగు నెలలే..!

**- కనీసం ఇప్పుడైనా ప్రజలకు మంచి చేయండి**

**- టీడీపీ-జనసేన ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం**

**- భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

**రాప్తాడు (చైతన్యరథం):** అరాచక పాలనకు ఇక మిగిలింది ఇక నాలుగు నెలలేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలం, పాపంపేట, ఓ.వి.ఆర్ కాలనీల పరిధిలో 3వ రోజు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ శ్రేణులతో కలిపి ఇంటింటికీ వెళ్తూ టీడీపీ, జనసేన సంయుక్త మ్యానిఫెస్టో కరపత్రాల్ని అందజేస్తూ ముందుకెళ్లారు. మ్యానిఫెస్టోలో పథకాలను ప్రతి ఒక్కరికీ వివరిస్తూ.. ఏ ఇంట ఎంత లబ్ధి చేకూరుతుందనేది వివరించారు. తాము చెప్పిన ప్రతి ఒ?క్క హామీని నెరవేస్తామని ఈ సందర్భంగా పరిటాల సునీత అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా చెప్పేదొకటి చేసేదొకటి ఉండదన్నారు. అనంతపురం రూరల్ మండలం విద్యారణ్య నగర్ కు చెందిన బీజేపీ నాయకురాలు రంగమ్మ అలియాస్ చిన్నీ తన మద్దతుదారులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమె మద్దతుదారులైన సురేష్, నవీన్, చిరంజీవి కూడా టీడీపీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీ విధానాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న సైకో పాలనను



వ్యతిరేకించి... టీడీపీలోకి చేరారని రంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో పై ప్రజలతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా ఆకర్షితులవుతున్నారన్నారు. వచ్చెనెల నుంచి చంద్రబాబు రంగంలోకి దిగుతారని.. అప్పుడు పార్టీకి మరింత బలం వస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారన్నారు. కనీసం ఉన్న ఈనాలుగు నెలలైనా ప్రజలకు మంచి చేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అతని సోదరుల దౌర్జన్యాలకు గురైన ప్రతి ఒక్కరికీ తాము అండగా ఉంటామన్నారు. వారి వలన జరిగిన నష్టానికి ఖచ్చితంగా మూల్యం చెల్లించేందుకు వైసీపీ నేతలే సిద్ధంగా ఉండాలన్నారు.

## కోరాడ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**భీమిలి (చైతన్యరథం):** నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం లోడగలవానిపాలెం పంచాయతీ ఎల్వి పాలెం బీసీ కాలనీలో భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ లోడగల వెంకట్రావు అధ్యక్షతన బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అని ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ పంచి పెట్టి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పి వారందరినీ సమావేశపరిచి ప్రజావేదికలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పథకాల గురించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేయబోయే మంచి పనుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్యనారాయణ ,సెక్రెటరీ సోడి పిల్లి నారాయణరావు, లోడగలవానిపాలెం పార్టీ ప్రెసిడెంట్ లోడగల సన్యాసిరావు, వైస్ ప్రెసిడెంట్ కంచబోయిన శ్రీను, నియోజకవర్గ వాణిద్య విభాగ



ఉపాధ్యక్షులు కొట్టియాడ రెడ్డి బాబు, ప్రధాన కార్యదర్శి గుండు చిన్న బాబు, వెల్లంకి ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, చందక ఎక్స్ సర్పంచ్ అప్పలరాజు, కుసులవాడ లక్ష్మణరావు, కర్రోతి సత్యనారాయణ, బంటుపిల్లి వెంకట్రావు, చిన్ని రాజేష్ మీసాల పైడినాయుడు, లంకలపల్లి ప్రకాష్ తదితర మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రానికి "జగన్" అనవసరం

- ఇది ప్రజలే అంటున్న మాట
- 52 నెలల పాలనలో ప్రజలపై భారాలు
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నమ్మి ఒక్క చాన్స్ ఇచ్చినందుకు కోలుకోలేని విధంగా భారాలు మోపుతున్న జగన్ పాలన ఇక తమకు అవసరం లేదని ప్రజలే అంటున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ నగర కమిటీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో పరిశీలకురాలు చిల్లా జగదీశ్వరి, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు తదితరులతో కలిసి స్థానిక 36వ డివిజన్లో మాజీ కార్పొరేటర్ తంగెళ్ళ బాబీ, డివిజన్ టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వైనాట్ 175 అంటున్న జగన్‌ను "ఏపీ హేట్స్ జగన్" అంటోందని అన్నారు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబంపై మోపిన అదనపు భారం రూ.8,25, 549లని మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారని, అయినా కరెంటు కోతలు తప్పడం లేదన్నారు. నాసిరకం మద్యం పోసి 35 లక్షల మందిని రోగాల బారిన పడేశారని, అందులో 30 వేల మంది ప్రాణాలు పోవడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడ్డాని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీశారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ విధానాల వల్ల 30 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారన్నారు. అమ్మ ఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్న బుడ్డిలో రూ.70 వేలు కొట్టేస్తున్నారని దుయ్యబట్టారు. డ్రైవర్లు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, పన్నులు, పోలీసు జరిమానాలతో లక్ష కొట్టేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్ళించారని ఆరోపించారు. అన్న క్యాంటీన్, పసుపు-కుంకుమ, నిరుద్యోగభృతి, పండుగ కానుకలు లాంటి 120 సంక్షేమ పథకాలు రద్దు చేసి ప్రజలకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రెండు కళ్ళయిన అమరావతి, పోలవరాన్ని నిర్వీర్యం చేశారని, భూకబ్జాల కోసం జగన్ విశాఖపై వాలుతున్నారని ఆరోపించారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు దారి మళ్ళించారని ఆరోపించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం దోపిడీ చేసి కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా వాపోయారు. రాష్ట్రంలో మహనీయులు అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశాను

- రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అభ్యర్థించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె పంచాయతీలో ప్రతాప్‌రెడ్డి కాలనీలో పర్యటించిన అశోక్‌రెడ్డి ఇంటింటికి తిరిగి మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో ప్రతాప్ రెడ్డి కాలనీలో ఎంతో అభివృద్ధి చేశానని... సిమెంట్ రోడ్డు, త్రాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు... పక్కా గృహాలు, రేషన్ కార్డులు, రైతులకు రైతురథం ద్వారా ట్రాక్టర్లు, సబ్సిడీ రుణాలు, ఆనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, ఇలా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించటం జరిగిందని గుర్తు చేశారు. ప్రతీ ఒక్కరూ 2024లో జరిగే ఎన్నికల్లో తనకు మద్దతు నిలిచి గెలిపిస్తే, గ్రామాలను నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రతీ ఒక్కరూ చంద్రబాబుకి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, అక్కల సుబ్బారెడ్డి, శ్రీనివాస రెడ్డి, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం!



- సంపద సృష్టించి ఆ సంపదను పేదలకు పారదర్శకంగా అందించడమే టీడీపీ - జనసేన లక్ష్యం
- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు ఖచ్చితంగా అమలు చేస్తాం
- వెల్లడించిన టీడీపీ ముఖ్యనేత బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం - జనసేన పార్టీలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి సంబంధించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సంతకాలతో కూడిన బాండ్లను ప్రదర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సెంట్రల్ నియోజకవర్గంలో జనసేన- తెలుగుదేశంపార్టీ చేపట్టిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 95 వేల కుటుంబాలను కలిసి ఆ కుటుంబాలకు జనసేన - తెలుగుదేశం కూటమి అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి చేకూరే లబ్దిని బాండ్స్ రూపంలో అందజేస్తున్నామని అన్నారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కూడా అధికారంలోకి రాకముందే బాండ్స్ రూపంలో, అధికారంలోకి వచ్చాక వారికి కలిగే లబ్దిని వివరించటం జరగలేదని... అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించే బాధ్యతను జనసేన- తెలుగుదేశంపార్టీ కూటమి తీసుకుంటుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ప్రజలకు వందలాది వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం మోసం చేశారని, అమ్మఒడి పథకం ద్వారా కుటుంబంలో ఒక్కరికి రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి... అనంతరం రూ.13,000లకే కుదించి ఒక్కరికే ఇస్తున్నారని అన్నారు. కానీ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15000 చొప్పున అందజేస్తామన్నారు. మహాశక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలతో పాటు ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, నిరుద్యోగులకు రూ.3000 చొప్పున నిరుద్యోగభృతి అందజేస్తామన్నారు. సొంతంగా వ్యాపారం నిర్వహించాలనుకునే వారికి రూ. 10 లక్షలు సబ్సిడీతో రుణాలు అందజేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోతామన్నారు. సంపద సృష్టిస్తూ ఆ సంపదను పేదలకు పారదర్శకంగా అవినీతి లేని విధంగా అందచేయటమే తెలుగుదేశం పార్టీ - జనసేన కూటమి ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణ మోహన్, దాసరి కనకారావు, పైడి శ్రీను, లబ్బా వైకుంఠం, బత్తుల కొండ,పలగాని శివ, నగేష్, తిరుపతి, అమర్నాథ్, గాజుల రవి, రాణి, గౌసియ తదితరులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు తెలియని సజ్జల వెంటనే రాజీనామా చేయాలి

- తప్పుడు సమాచారం ఇచ్చినందుకు సజ్జల రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- మీడియా సమావేశంలో సజ్జలపై బత్యాల ధ్వజం



రాజంపేట (చైతన్యరథం): ప్రభుత్వ సలహాదారులుగా ఉంటూ ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ సబ్జెక్టు తెలియకుండా సైబర్ క్రైమ్కు... బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి లింకు పెట్టి మాట్లాడుతూ ప్రజలకు తప్పుడు సమాచారం అందించిన ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వెంటనే రాజీనామా చేసి రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బత్యాల చంగల్ రాయుడు డిమాండ్ చేశారు. బుధవారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బత్యాల మాట్లాడుతూ... అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్షాలు ఎప్పుడు ఏం చేస్తున్నారు? వారు ఎప్పుడు మేనిఫెస్టోలను ఏ సందర్భంగా విడుదల చేశారనే విషయాలను కూడా తెలుసుకోకుండా మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులపై మేనిఫెస్టో పై మాట్లాడటం దారుణం అన్నారు. ఆరు నెలల క్రితం రాజమండ్రిలో జరిగిన మహానాడులో తమ పార్టీకి సంబంధించిన మినీ మేనిఫెస్టోను విడుదల చేసి బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోను పక్కాగా అమలు చేస్తామని ప్రజలకు రిజిస్ట్రేషన్ చేసి బాండ్లు ఇస్తున్నామన్నారు. ఇది తెలుసుకోకుండా ఇంటింటికి వెళ్లి ఆధార్ నెంబర్ అడుగుతున్నారు... ఓటీపీలు తీసుకుంటున్నారని సజ్జల అబద్ధపు మాటలు మాట్లాడటం అన్యాయమన్నారు. ప్రభుత్వ సలహాదారుడు అంటే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుడు దోవ పట్టిస్తే ఊరుకోమన్నారు. మీరు రాజంపేట ఆకులు వీధిలో జరిగిన సంఘటనను ప్రస్తావించినందుకు తాము ఈరోజు ఈ మీడియా సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని అక్కడ మా క్లస్టర్ ఇన్ ఛార్జ్ మిరియాల నాగజ్యోతి ఓటర్ వెరిఫికేషన్, బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా ఇంటింటికి వెళ్లి తమ మేనిఫెస్టోను వివరించి ప్రజలను చైతన్యవంతులు చేసి వారికి రిజిస్ట్రేషన్ చేసి ప్రత్యేక బాండ్లు ఇస్తున్నామన్నారు. అది తెలుసుకోకుండా వైసీపీ నాయకులు పత్రికల్లో ఏదో వచ్చిందని అత్యుత్సాహంగా పత్రికా సమావేశం పెట్టి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం చూస్తుంటే సజ్జలకు మినిమం నాలెడ్జ్ కూడా లేదేమోనని అనిపిస్తోందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణులు నిలబడి సబ్జెక్టు తెలియని సజ్జల వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

- లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : గన్నే ప్రసాద్



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన పట్ల చేసిన వ్యాఖ్యలపై టీడీపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ మైలవరంలో స్పందించారు. ఎమ్మెల్యే తన వ్యాఖ్యలకు బేష రతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షం లో చట్టపరంగా తాను తీసుకునే చర్యలను ఎదుర్కోవాలని గన్నే ప్రసాద్ అన్నారు. పంపులు దగ్గర బిందెల గొడవ లాగా అనవసర విషయాల్లో నా గురించి ప్రస్తావించి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎదుటి వారి విలువలు గురించి మాట్లాడే ముందు, మనం విలువలు పాటిస్తూ ఎదుటి వ్యక్తి గురించి గౌరవ భావంతో మాట్లాడితే మంచిదని హితవు పలికారు. విద్యార్థి దశ నుండే నేను రాజకీయాల్లో ఉన్నానని మీ అందరి కంటే ఉన్నత విలువలు కలిగిన కుటుంబం నుంచే వచ్చానని తెలుసుకోవాలన్నారు. రాజకీయంగా తండ్రి తెలుగుదేశం పార్టీలో మంత్రిగా ఉన్నప్పుడు వ్యాపారాల్లో అడుగు పెట్టి డబ్బు సంపాదించి, కాలం కలిసి వచ్చి మైలవరంలో ఎమ్మెల్యేగా గెలిచిన వసంత కృష్ణ ప్రసాద్ ఈ రోజు మాపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎదుటి వారి గురించి మాట్లాడే ముందు పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గన్నే ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

- 18 వార్డులో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం
- టీడీపీ జాతీయ కోశాధికారి,నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకొని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో 18వ వార్డు యర్రయ్య బజారులో వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు ఆధ్వర్యంలో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య పట్టణంలో యర్రయ్య బజారులో పర్యటించిన తాతయ్య టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. అంతేకాకుండా ఇప్పుడున్న ప్రభుత్వం మీకు ఏం చేసిందో.. రాబోయే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏం చేయబోతుందో నిష్పక్షపాతంగా తెలుసుకుని మీరు టీడీపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని మరొకసారి ముఖ్యమంత్రి చేసుకొని మన రాష్ట్రాన్ని అభివృద్ధిని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ మైనేని రాధాకృష్ణ, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, నీటి సంఘం మాజీ అధ్యక్షులు తూమాటి వెంకన్న, వార్డ్ కౌన్సిలర్స్ సంగెపు బుజ్జి బాబు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు,గెల్లా వైకుంఠేశ్వర రావు, 18వ వార్డు ఇన్చార్జి గోంగూర నాగేశ్వరరావు, మాజీ వార్డ్ కౌన్సిలర్ మారేపల్లి శౌరి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పున్న ఉపేంద్ర నాయకులు రచ్చ శ్రీనివాసరావు, పెనుమత్స వర్మ, పంతంగి రవి, చింతల పుల్లయ్య,మొగిలి శ్రీనివాసరావు, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, షేక్ ఉమ్మర్, షేక్ ఖాసిం,తూమాటి పరుశురాం, తూమాటి సైదా బాబు, బత్తిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దళితులు బాగుపడలాంటే వైసీపీని సమాధి చేయాల్సిందే!

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు

**అమరావతి (చైతన్యరథం):** జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక 27 దళిత స్కీములని రద్దు చేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీలో 27 మంది దళిత ఎమ్మెల్యేలు నోరు మెదపకుండా కుక్కిన పేనుల్లా కిమ్మనకుండా బతుకుతున్నారన్నారు. దళితుల అభివృద్ధి కోసం అంబేద్కర్ ప్రసాదించిన గొప్ప వరం రాజకీయ రిజర్వేషన్ అని చెప్పుకొచ్చారు. రాజకీయ రిజర్వేషన్లతో ఎమ్మెల్యేలుగా గెలిచి రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతింటున్న దళిత ఎమ్మెల్యేలు నోరు మెదపకపోవడం అంబేద్కర్ ఆత్మ క్షోభించేలా చేస్తుందన్నారు. రాష్ట్రంలో దళితులు ఏమాత్రం బాగుపడాలన్నా నియంత లక్షణాలున్న వైసీపీ ప్రభుత్వాన్ని సమాధి చేయాల్సిందే అని దేవతోటి నాగరాజు వ్యాఖ్యలు చేశారు.



# అతికిరాతకంగా ప్రవర్తించిన వారిని శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి



- ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న

**అనంతపురం అర్బన్ (చైతన్యరథం):** సమాజంలో అభాగ్యులకు న్యాయం అందించాల్సిన న్యాయవాది వృత్తిలో ఉండి మైనర్ బాలికపైన అతికిరాతకంగా విచక్షణారహితంగా గాయాలు చేసి మూడు రోజులపాటు చీకటి గదిలో నిర్బంధించి సభ్య సమాజం తలదించుకు నేలా కూతురు వయసున్న బాలికను హింసించారని తెలుగు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించడం జరిగినది.

ఈ ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. ఐదు రోజుల కిందట అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో ఒక పెద్దాయన వచ్చి ఆ బాలికను చేర్పించి వెళ్లిపోయాడు. రాష్ట్రంలో దిశా చట్టం ఉంటే దోషులు ఎంతటి వారినైనా తక్షణం అరెస్టు చేసి శిక్ష పడేట్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలుగు మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తేజస్విని, కార్యదర్శి హసీనా బేగం, నగర ప్రధాన కార్యదర్శి జానకి, ఎక్స్ కార్పొరేటర్ సరళ, రమాదేవి కవిత తదితరులు పాల్గొన్నారు.

# కనీస సౌకర్యాలు కల్పించలేని వైసీపీ ప్రభుత్వం



- టీడీపీ నగర అధ్యక్షులు పి నాగరాజ్ యాదవ్

**కర్నూలు (చైతన్యరథం):** నగరమా మేలుకో "కార్యక్రమంలో 44వ వార్డు పర్యటనలో కర్నూల్ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు పి నాగరాజ్ యాదవ్ వార్డు ఇన్చార్జులు కార్పొరేటర్లు ,భూత్ ఇన్చార్జిలు, ఇతర సీనియర్ నాయకుల, మహిళా నాయకులు, అనుబంధ సంఘా ల నాయకులు పాల్గొన్నారు. నాగరాజు మాట్లాడుతూ.. నగరంలో 16వ రోజు కార్యక్రమంలో ఈ వార్డులో పంప్ హౌస్ ఎదురుగా ఉన్నటువంటి కొట్టాల్లో జీవిస్తున్నటు వంటి ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందని కనీస సౌకర్యాలు కూడా లేవని నగరపాలక మేయర్, ఎమ్మెల్యేకు ఈ వార్డులోని ప్రజల పరిస్థితి కళ్ళకు కనపడటం లేదా అని వారిని ప్రశ్నిస్తున్నానన్నారు. యువ గళం పాదయాత్ర సందర్భంగా మా నాయకుడు నారా లోకేష్ ఈ ప్రాంత ప్రజలకు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వీరికి పక్కా ఇల్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నగరంలోని ఇటువంటి చాలా సమస్యల పరిష్కారం కోసం మన టీజీ భరత్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటేనే వీటి పరిష్కారం అవుతుందని తెలియజేశారు.

# డాక్టర్ ఎంఎస్ఎస్ పేదల కోసమే పని చేశారు

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి (చైతన్యరథం):** పేద ప్రజల కోసమే తుది శ్వాస వరకు పనిచేసిన పేదల పెన్నిధి డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. మంగళగిరి మండలం నీరుకొండలో డాక్టర్ ఎం.ఎస్.ఎస్ కోటేశ్వరరావు 22వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి వద్ద బుధవారం టీడీపీ నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి నియోజకవర్గంలో డాక్టర్ ఎం.ఎస్.ఎస్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన తెలిపారు. విజయవాడ ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం స్థాపనకు స్వర్గీయ ఎన్టీఆర్‌తో కలిసి కృషి చేశారని ఆయన తెలిపారు. మధ్య తరగతి పేద వాళ్లని కోసమే డాక్టర్ ఎం.ఎస్.ఎస్ పనిచేశారన్నారు. సామాన్యునికి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అన్న ఎన్టీఆర్ లక్ష్యంతో డాక్టర్ ఎం.ఎస్.ఎస్ ప్రతి మండలంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా డాక్టర్ ఎం.ఎస్.ఎస్ పనిచేసిన సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రాథమిక హెల్త్ ఆసుపత్రులలో ఏర్పాటు చేసి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన చరిత్ర ఎంఎస్ఎస్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం పోలుమట్ల ప్రేమ్ కుమార్ వెలగపాటి విలియం దేవా బత్తుని పటేల్, అక్కల శీను పాల్గొన్నారు.

# 506 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ కి జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షలు నెట్టెం రఘురాం ఆశీస్సులతో, నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 506 వ రొజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు,ఈరొజు అన్న క్యాంటీన్లో 1224 మంది కడుపునిండా భోజనం చేశారు. చి."అడుసు మల్లి ప్రశాంతి పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి,వారి చిన్నాన్న, బండిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అడుసుమల్లి కృష్ణమూర్తి, ప్రభాకర్ వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ,కేళి నాగేశ్వరరావు,ఈమని చిట్టి, షేక్ షరీఫ్,దేవులపల్లి రామస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నెపాక దుర్గా మహేశ్వర రావు నరెడ్ల జయ రెడ్డి,షేక్ అక్బర్, సర్వేపల్లి శ్రీనివాస్,మార్తి అచ్చయ్య,సూరా సతీష్,షేక్ నాగుల్ మీరా,షేక్ రహీమ్,కుంభ కోటి,వేట వెంకయ్య, యండ్రాతి రామారావు,దర్శి అనిల్ ఎస్.ఎల్టి.స్టాప్ పాల్గొన్నారు.

# రేవల్లపాలెంలో బాబు ష్యురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

-పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట (చైతన్యరథం):** మండలం, రేవల్లపాలెం గ్రామంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో యూనిట్ ఇంఛార్జ్ గొల్లు నారాయణ మూర్తి , బూత్ కన్వీనర్ మేడిశెట్టి రామునాయుడు సారథ్యంలో బుధవారం బాబు ష్యూరీటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఆమె రేవల్లపాలెంలో బాబు ష్యూరీటి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపణీ చేశారు.అనంతరం గ్రామ ప్రజలకు మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రికీ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

# వరంగల్ పోరాట స్ఫూర్తితోనే

# ఆంధ్రాలో రౌడీ పాలనపై పోరాటం

- బీసీ ముఖ్యమంత్రి కోసమే బీజేపీతో కలిసాను
- తెలంగాణాలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం



హనుమకొండ: ఆంధ్రాలో రౌడీలు రాజ్యామేలుతున్నారని, గూండాల పాలన నడుస్తోందని, అలాంటి పరిస్థితుల్లో తట్టుకుని నిలబడుతున్నానంటే వరంగల్ పోరాటస్ఫూర్తే కారణమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. బుధవారం వరంగల్ నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు.

“తెలంగాణ నా గుండెచప్పుడు. ఇకపై తెలంగాణలోనూ అడుగుపెడుతున్నాను. తెలంగాణ ధైర్యంతోనే ఆంధ్రాలో రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొంటున్నాను” అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ఇంత అవినీతి ఉంటుందని తాను ఊహించలేదని పవన్ కల్యాణ్ అన్నారు. కమీషన్ల రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. ఆంధ్రా జన్మనిస్తే తెలంగాణ పునర్ జన్మనిచ్చిందని అన్నారు. పదేళ్లలో తాను తెలంగాణపై మాట్లాడలేదని అన్నారు. ప్రధాని అంటే తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. దశాబ్దం తర్వాత మాట ఇస్తున్నానని... వచ్చే ఏడాది నుంచి ఆంధ్రాలో లాగే తెలంగాణలోనూ తిరుగుతాను అని జనసేనాని స్పష్టం చేశారు.

బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో తాను కూడా ఉన్నానన్నారు. తెలంగాణలో జనసేన ఉంటుందని.. తెలంగాణలో బీజేపీతో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన స్థాపించామని తెలిపారు. 2009లో స్థాపించిన పార్టీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడటానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే కారణమని చెప్పుకొచ్చారు. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో తాను ఒకడిని అని అన్నారు. బీజేపీ అభ్యర్థులు రావుపద్మ, ప్రదీప్ రావును గెలిపించాలని కోరారు. సమస్యలొస్తే తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపోయామని.. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలని అందుకే బీజేపీతో కలిసినట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు గెలిపించాలని కోరారు. అన్ని నియోజకవర్గాల్లో జనసేన – బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు.

## అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదు

హైదరాబాద్: చంద్రాయణగుట్ట ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఇన్‌స్పెక్టర్ శివచంద్రపై అక్బరుద్దీన్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ విధులకు ఆటంకం కలిగించడం, వ్యక్తిగతంగా దూషించడంతో పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదు చేశారు. సీఐ శివచంద్ర అక్బరుద్దీన్ ఒవైసీపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. సభ బందోబస్తు కోసం సీఐ వెళ్లారు. సభ సమయం మించిపోవడంతో సీఐ స్టేజ్‌పైకి వెళ్లి రాత్రి 10గంటల వరకు అనుమతి ఉందన్న విషయాన్ని అక్బరుద్దీన్ ఒవైసీకి చెప్పేందుకు ప్రయత్నించారు. సీఐని చూసి స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ తనను స్టేజ్ నుంచి కిందకు దిగి వెళ్లిపోవాలని.. తన విధులకు ఆటంకం కలిగించారని సీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కేసిఆర్, మోడీ, ఒవైసీ ముగ్గురు తోడు దొంగలు: మల్లిఖార్జున్ ఖర్గే



ఆలంపూర్: సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ముగ్గురు తోడు దొంగలేనని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. బుధవారం నాడు ఆలంపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ...“ తెలంగాణ ప్రజలు ఇచ్చే విజయ కానుకను భారతదేశం మొత్తం ప్రతిబింబిస్తుంది.ఆలంపూర్ చాలా పవిత్రమైన ప్రాంతం..కృష్ణ, తుంగభద్రాల సంగమప్రాంతం.దేశంలో ఉన్న మూడు పత్రికల సుమారు 780కోట్ల ఆస్తులను బీజేపీ ప్రభుత్వం జప్తు చేసింది. ఈ మూడు పత్రికలు నెహ్రూ సొంత ఆస్తి. నెహ్రూ స్థాపించిన ఈ మూడు పత్రికలు స్వతంత్ర పోరాటానికి ముఖ్య భూమికను పోషించాయి”అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.

“నిరుపేదలను ఆదుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఇందిరాగాంధీనీ విమర్శిస్తున్నావు ఇందిరాగాంధీ ఎక్కడ.. మరి కేసీఆర్ ఎక్కడ.. ఫామ్‌హౌస్‌లో కూర్చొని పరిపాలిస్తున్నావు. 2017లో ఇచ్చిన నీ హామీలు ఏమయ్యాయి.. ఏ ఒక్కటి పూర్తి చేయలేదు. తెలంగాణ కోసం అప్పట్లో ఎంపీగా ఉన్న విజయశాంతి ఢిల్లీలో పార్లమెంట్‌లో సభ జరిగినప్పుడు తెలంగాణ కోసం స్పీకర్ పోడియంలోకి వెళ్లి 4, 5 గంటలు పోట్లాడింది..ఆ సమయంలో నువ్వు ఎక్కడున్నావ్ కేసీఆర్.. కేసీఆర్, కొడుకు, కూతురు, అల్లుడు తెలంగాణను దోచు కుంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తాం” అని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌కు 80 సీట్ల కంటే తక్కువస్తే ఏ శిక్షకైనా సిద్ధం: రేవంత్‌రెడ్డి

నిజామాబాద్: సీఎం కేసీఆర్ రాసిపెట్టుకో కాంగ్రెస్ పార్టీకి 80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు దర్పల్లిలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...“డిసెంబర్ 3వ తేదీన లెక్క చూసుకో కేసీఆర్.. 80 కంటే ఒక్కటి తక్కువున్నా ఏ చర్యకైనా సిద్ధం. కేసీఆర్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఇక్కడ పోడు భూముల సమస్య తీరలేదు. గిరిజనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తీరుస్తానని పదేళ్లయినా తెరువలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఇక్కడి రైతులు ఓడించారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు. బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేసి వారి హక్కులను కాలరాశారు. అయ్య బక్కోడు.. కొడుకు తిరుగుబోతోడు. ప్రజలను ఆదుకోవాలంటే ఒక్కరూ ముందుకు రారు. ఎర్రజొన్న రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయలేదు.



పసుపు బోర్డు తెస్తానన్న గుండోడు ఎక్కడికో పోయిండు. నేను పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాంత యువకులు నన్ను ఇక్కడి నుంచి పోటీ చేయమని అడిగారు. అధిష్ఠానం నన్ను కామారెడ్డిలో పోటీ చేయమని ఆదేశించింది” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

“ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎవరు గెలుస్తారో రాష్ట్ర ప్రభుత్వం అదే వస్తుంది. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. మేడిగడ్డ మూడేళ్లకే కుంగి పోయింది. మీరు కట్టిన ప్రాజెక్టులు చూపించి బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి.

మేము కట్టిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు చూపించి ఓట్లు అడుగుతాం. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్ల రాజ్యం. బీఆర్ఎస్ అంటే దొరల రాజ్యం, దొంగల రాజ్యం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తానని కేసీఆర్ ఊహాలోకంలో ఉంచారు. ఆయన మాత్రం 150 రూముల బంగ్లా కట్టుకున్నాడు. బోధన్ ఏసీపీకి చెప్తున్నా.. నీ నౌకరి నువ్వు చెయి.. బీఆర్ఎస్ కార్యకర్తలాగా చేయకు.. డిసెంబర్ 3వ తేదీ తర్వాత ఏమైతదో చూడు కేసీఆర్” అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ గెలిస్తే కదా... రేవంత్ సీఎం అయ్యేది?

### కొడంగల్ సభలో కేసీఆర్

కొడంగల్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని...అందులో ఎలాంటి అనుమానం లేదని భారాస అధినేత, సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం కేసీఆర్... పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ మాట్లాడుతూ...“నేను ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నా. రైతుల బాధలు నాకు తెలుసు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం గురించి ఏమీ తెలియదు. రేవంత్‌రెడ్డి ఏనాడైనా వ్యవసాయం చేశారా? పొలం దున్నారా? అందుకే ఇలా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి పెద్ద భూకబ్జాదారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామంటున్నారు. రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎలాంటి పనులు చేయలేదు. రేవంత్ నోరు తెరిస్తే గబ్బు. ఆయన టికెట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. తెలంగాణ ఉద్యమకారులపైకి రేవంత్ తుపాకీ పట్టుకొని వెళ్లారు. ఇదీ చదవండి: ధరణి తీసేస్తే మళ్లీ దళారి రాజ్యమే: కేసీఆర్ నీతి నియమంలేని వ్యక్తి రేవంత్‌రెడ్డి. రూ.50 లక్షలతో ఎమ్మెల్యేలను కొంటూ పట్టుబడిన ఆయన తీరును మీరంతా టీవీల్లో చూశారు. దీని గురించి ఎవరైనా అడిగితే... అలా దొరకడం ఆయనకు మెడల్ రావడంతో సమానం అని అంటున్నారు. ఇవన్నీ చేసిన రేవంత్‌రెడ్డి మళ్లీ సత్యహరిశ్చంద్రుడిలా మాట్లాడటం విడ్డూరంగా ఉంది. కొడంగల్‌లో సరిపోలేదని.. కామారెడ్డిలో నాపై పోటీకి వచ్చారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో చిత్తుగా ఓడించాలి. నేనే సీఎం అనేవాళ్లు కాంగ్రెస్‌లో 15మంది ఉన్నారు. కాంగ్రెస్ గెలిస్తే కదా... రేవంత్ సీఎం అయ్యేది. రేవంత్ సీఎం అవుతాడని ఓట్లేస్తే కొడంగల్ పరిస్థితి మళ్లీ మొదటికే. ప్రజలు ఇవన్నీ గమనించాలి. కొడంగల్‌లో పనిచేసే నరేందర్‌రెడ్డి కావాలా?వట్టి మాటలు చెప్పే రేవంత్‌రెడ్డి కావాలా? ప్రజలే తేల్చుకోవాలి. ఎమ్మెల్యేగా ఎవరుంటే కొడంగల్ గౌరవం పెరుగుతుందో ప్రజలే నిర్ణయం తీసుకోవాలి” అని కేసీఆర్ కోరారు.

కాంగ్రెస్‌పార్టీ తెలంగాణను 58ఏళ్లు గోస పెట్టిందని భారాస అధినేత, సీఎం కేసీఆర్ విమర్శించారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. “పాలమూరు జిల్లాలను బొంబాయి బస్సులకు ఆలవాలం చేశారు. సాగునీరు, తాగునీరు, కరెంటు ఇయ్యలేదు. చేనేత కార్మికుల ఆకలి చావులు,రైతుల ఆత్మహత్యలు, వలసలు... ఇదీ కాంగ్రెస్ రాజ్యంలో మన బతుకు. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే 400 మందిని పిట్టల్ని కాల్చినట్టు కాల్చి చంపారు. ఉద్యమంలో భాగంగా నేను మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేస్తే గెలిపించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించాం. పాలమూరు ప్రజలు వివేకవంతులు. ఓటు వేసే ముందు అభ్యర్థులతో పాటు వారి పార్టీ



చరిత్రను కూడా చూడాలి.

తెలంగాణ రాగానే ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చాం.ఆదాయం పెరిగిన కొద్దీ సంక్షేమ పథకాలు పెంచుకుంటూ పోతున్నాం. మహబూబ్‌నగర్ పట్టణం గతంలో ఎలా ఉండేది... ఇప్పుడు ఎలా ఉంది. బైపాస్‌రోడ్డు వేయించారు. ఎకో పార్క్ ఏర్పాటు చేశారు. దివిటిపల్లి వద్ద రూ.10వేల కోట్లతో అమరరాజా బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది. ఐటీ టవర్ ఏర్పాటు చేశారు. మంచి వాళ్లు గెలిస్తే మంచి జరుగుతుంది... చెడ్డ వాళ్లు గెలిస్తే మళ్లీ మొదటికే పోతుంది” అని సీఎం కేసీఆర్ అన్నారు.

## నిలిపివేసిన ఈ-వీసా సేవలను
# పునరుద్ధరించనున్నట్లు భారత్ నిర్ణయం



**ఢిల్లీ :** ఇటీవలే భారత్-కెనడా మధ్య ఏర్పడిన దౌత్య ప్రతిష్టంభనతో కెనడాలో నిలిపివేసిన వీసా సేవలను తాజాగా పునరుద్ధరించింది. కెనడాతో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. దాదాపు 2 నెలల తర్వాత కెనడా పౌరులకు నిలిపివేసిన ఈ-వీసా సేవలను బుధవారం నుంచి భారత్ పునరుద్ధరించినట్లు సదరు కథనాలు వెల్లడించాయి.
ఖలిస్థాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ట్రూడో ఆరోపణలతో రెండు దేశాల మధ్య దౌత్యసంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కెనడాలో వీసాల జారీ ప్రక్రియను సెప్టెంబర్ 21వ తేదీ నుంచి భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. అయితే, కెనడా ప్రభుత్వం ఇటీవల చేసిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమీక్షించిన అనంతరం ఇంచుమించు నెల రోజుల తర్వాత భారత్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. అక్టోబర్ 26వ తేదీ నుంచి ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసా సర్వీసులను పునరుద్ధరించింది. ఇప్పుడు తాజాగా ఈ-వీసా సేవలను కూడా పునరుద్ధరించారు.

# ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు భారత్ సైనికుల వీరమరణం



**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో బుధవారం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ధర్మశాల సమీపంలోని బజిమాల్ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం చుట్టుముట్టింది. ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య భీకర పోరు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కాల్పుల్లో ఓ అధికారి, సైనికుడు ప్రాణాలు కోల్పోగా, మరొకరికి గాయాలయ్యాయని వెల్లడించారు.
క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని అధికారులు తెలిపారు. కాగా, జమ్ము కశ్మీర్‌లో ఉగ్ర మూకలతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై డాక్టర్, పోలీస్ సహా నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించారు. ఎస్ఎంహెచ్ఎస్ హాస్పిటల్ (శ్రీనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (మెడిసిన్) డాక్టర్ నిసారుల్ హసన్, కానిస్టేబుల్ (జమ్ము కశ్మీర్ పోలీస్) అబ్దుల్ మాజిద్ భట్, లేబరేటరీ బేరర్ అబ్దుల్ సలాం రాదర్, టీచర్ ఫరూక్ అహ్మద్ మిర్‌లను సర్వీస్ నుంచి డిస్మిస్ చేసినట్టు అధికారులు వెల్లడించారు.

## ఆనంద్ మహీంద్రాకు బాధను కలిగించిన వీడియో..
**- ప్రజలు తమ పద్ధతి మార్చుకోవాలంటూ పోస్ట్**



**ముంబై :** వినోదాత్మక వీడియోలతో పాటు ఆలోచన రేకెత్తించే పోస్ట్‌లను ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా తరచూ షేర్ చేస్తూ ఉంటారు.సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తనకు నచ్చిన అంశాలను నెటిజన్లతో పంచుకుంటారు. అలాగే కొత్త ప్రదేశాలు, సరికొత్త విషయాలను సోషల్ మీడియా వేదికగా సరి కొత్తగా ఆవిష్కరిస్తుంటారు. తన దృష్టికి వచ్చిన వీడియోలను కూడా ఫాలోవర్స్‌తో పంచుకుంటూ వారిలో ఉత్సాహాన్ని నింపుతారాయన.. అలా నెట్టింట వైరలవుతున్న ఓ వీడియో ఇప్పుడు ఆనంద్ మహీంద్రాకు బాధను కలిగించింది. ఆ వీడియోలో ముంబైలోని గేట్ వే ఆఫ్ ఇండియా సమీపంలో కొందరు సముద్రం లో చెత్తను డంప్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. ట్యాక్సీలో కొన్ని సంచుల్లో చెత్తను తెచ్చి సముద్రంలో పారబోసి వెళ్లిపోతారు.
ఈ వీడియో షేర్ చేసిన ఆనంద్ మహీంద్రా.. 'ఇది చూస్తుంటే చాలా బాధగా ఉంది. మనుషులు తమ పద్ధతి మార్చుకోకపోతే మౌలిక సదుపాయాలు ఎంత మెరుగుపడినా నగర జీవితంలో నాణ్యత కనిపించదు' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌ను గ్రేటర్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సహా ముంబై పోలీసులకు ట్యాగ్ చేశారు. దీంతో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్, ముంబై పోలీసులు ఘటనపై స్పందించారు. సముద్రంలో చెత్త పారబోసిన వ్యక్తుల కోసం వెతుకులాట ప్రారంభించారు. గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర కనిపించిన ట్యాక్సీని ట్రాక్ చేసి చెత్తను డంప్ చేసిన వ్యక్తుల్ని గుర్తించారు. ఈ మేరకు వారికి రూ.10,000 భారీ జరిమానా విధించారు. మరోవైపు ఆనంద్ మహీంద్రా చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సదరు వ్యక్తులు చేసిన పనికి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఐసీజీఎస్ అరింజయ్‌తో ఛేజ్.. పాక్ బోటు స్వాధీనం




**అహ్మదాబాద్:** భారత ప్రాదేశిక జలాల్లో అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ ఫిషింగ్ బోట్ 'నజ్-రె-కరమ్'ను భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది స్వాధీనం చేసుకుంది. అందులోని 13 మంది సిబ్బందిని అదుపులోనికి తీసుకుంది. స్వాధీనం చేసుకున్న పడవను గుజరాత్‌లోని ఓక్హా తీసుకువచ్చి, సిబ్బందిని ఇంటరాగేట్ చేస్తున్నట్టు పీఆర్ఓ డిఫెన్స్ గుజరాత్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇండియన్ తీర ప్రాంత నౌక అరింజయ్ పెట్రోలింగ్ చేస్తుండగా అరేబియా సముద్రంలోని భారత ప్రాదేశిక జలాల్లో పాక్ ఫిషింగ్ బోటును గుర్తించింది. అంతర్జాతీయ తీర ప్రాంత సరిహద్దుకు 15 కిలోమీటర్ల లోపు భారత జలాల్లో మంగళవారంనాడు పాక్ పడవ కనిపించిందంతో సిబ్బంది అప్రమత్తమైంది. భారత ప్రాదేశిక జలాల్లోనే పడవను అరింజయ్ అడ్డుకుంది. పడవలోని సిబ్బంది పాక్ జలాల్లోకి పారిపోయేందుకు జరిపిన ప్రయత్నాన్ని నిలువరించింది.
పాక్ ఫిషింగ్ బోట్ ఈనెల 19న కరాచీ నుంచి 13 మంది సిబ్బందితో బయలుదేరినట్టు ఆ ప్రకటన తెలిపింది. కాగా, భారత జలాల్లో ఎందుకు చేపలు పడుతున్నారనే ప్రశ్నకు పాక్ పడవ సిబ్బంది సమాధానం ఇవ్వకపోవడంతో పడవను సీజ్ చేసి గుజరాత్‌కు తరలించామని, సిబ్బందిని ప్రశ్నిస్తున్నామని పేర్కొంది.

# హైటెన్షన్ వైర్లు తగిలి ఐదు ఏనుగులు మృతి



**జార్ఖండ్ :** జార్ఖండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలోని ముసబాని అటవీ ప్రాంతంలో దారుణం చోటుచేసుకుంది. 33000 హై ఓల్టేజీ విద్యుత్ వైరు తగిలి ఐదు ఏనుగులు మృతి చెందాయి. చనిపోయిన ఏనుగుల్లో రెండు పిల్లలు, మూడు పెద్ద ఏనుగులు ఉన్నాయి. ముసబాని అటవీ ప్రాంతంపైన పొటాస్ అడవి మధ్యలో తవ్విన గొయ్యి దాటుతుండగా ఈ ఘటన జరిగింది. ఏనుగుల గుంపు కిందికి వెళుతుండగా ఒక్కసారిగా పైన వెళ్తున్న 33 వేల వోల్టుల వైరు తగిలింది. 5 ఏనుగులు మరణించిన హైటెన్షన్ వైర్ హెచ్‌సీఎల్ గనులకు వెళుతుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి నుంచి దాదాపు డజను ఏనుగుల గుంపు ఆ ప్రాంతమంతా సంచరిస్తోందన్నారు. సోమవారం అర్ధరాత్రి హైటెన్షన్ వైర్లు తగిలి ఏనుగులు చనిపోయి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఉద్దేశపూర్వకంగానే ఈ విషయాన్ని అటకెక్కిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
అడవి నుంచి కలపను తెస్తున్న క్రమంలో ఆ ప్రాంతంలో సంచరిస్తున్న ఏనుగులను తరిమికొడుతుండగా.. చనిపోయిన ఏనుగులను గ్రామ ప్రజలు గమనించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ముసబాని అటవీ ప్రాంతంలోని ఉపరబంధ అటవీ ప్రాంతంలో ఈ ఘోర ప్రమాదం జరిగిన ప్రదేశంలో కేవలం 11 అడుగుల ఎత్తులో 33000 ఓల్టేజీ హైటెన్షన్ వైర్ వెళుతోంది. మరోవైపు రెండ్రోజుల క్రితం అటవీశాఖ అధికారులు అడవిలో కందకం తవ్వారు. లోపల నుంచి తీసిన మట్టిని కూడా అక్కడే ఉంచారు. ఏనుగుల గుంపు గుట్ట లాంటి మట్టిదిబ్బను దాటుతుండగా, హైటెన్షన్ వైరు తగిలి ఐదు ఏనుగులు చనిపోయాయి. చనిపోయిన ఐదు ఏనుగుల్లో రెండు ఆడ ఏనుగులు కూడా ఉన్నాయి. దాదాపు వారం రోజులుగా ముసబాని ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్నా అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. కుటుంబ సమేతంగా పంటలను కాపాడుకునేందుకు ఏనుగుల గుంపును తరిమి కొట్టడంతో గ్రామ ప్రజలు అడవి వైపు పరుగులు తీశారు. ఈ సమయంలో అటవీశాఖ నిర్లక్ష్యం కారణంగా హైటెన్షన్ వైర్ తగిలి ఏనుగులు అకాల మృత్యువాత పడ్డాయని వాపోతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు డిప్యూటీ కమిషనర్ మంజునాథ్ భజంత్రీ ఆదేశించారు.

# కేరళ, తమిళనాడుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో కేరళ, తమిళనాడు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు హెచ్చరికలు చేసింది. రెండు రాష్ట్రాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ రెండు రాష్ట్రాలతోపాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ, యానాంలోని కొన్ని ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.

## పతంజలి ఆయుర్వేద సంస్థకు సుప్రీంకోర్టు వార్నింగ్..

**ఢిల్లీ :** యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు సుప్రీంకోర్టు వార్నింగ్ ఇచ్చింది. హెర్బల్ ఉత్పత్తులపై మోసపూరిత ప్రకటనలు చేస్తే ఒక్కొక్క ఉత్పత్తిపై భారీ జరిమానా తప్పదని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ప్రజలను తప్పుదోవ పట్టించే రీతిలో ఉత్పత్తులపై చేసే ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని పతంజలి సంస్థను సుప్రీంకోర్టు ఆదేశించింది. పతంజలి కంపెనీ చేస్తున్న నిరాధారమైన, మోసపూరితమైన ప్రకటనలను ఆపివేయాలని, లేకపోతే ఆ సంస్థ తయారు చేసే ఒక్కో ఉత్పత్తిపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధిస్తామని తీవ్రంగా హెచ్చరించింది. పతంజలి సంస్థపై కేసువేసిన ఐఎంఏ.. తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు చేస్తోంది. దీన్ని తప్పుపడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ పిటీషన్ పై ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో మాయావతి అందులో భాగంగా నవంబర్ 21,2023 న జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రలతో కూడిన ధర్మాసనం పతంజలి ఆయుర్వేద సంస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధునిక అల్లోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా..నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది.

# నాలుగు రోజుల సంధికి.. 50 మంది బందీలు విడుదల

## గాజాలో కాల్పుల విరమణ సమయం గురువారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది: హమాస్



బందీలను సురక్షితంగా ఇంటికి తీసుకురావడమే మా లక్ష్యం. ఇందుకోసం తాత్కాలిక కాల్పుల విరమణ చేపట్టేందుకు హమాస్ ఒప్పందానికి ప్రభుత్వం అంగీకరించింది" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. బందీలుగా ఉన్న వారిలో 50మంది విడుదల కోసం హమాస్‌తో ఒప్పందంపై ఇజ్రాయెల్ క్యాబినెట్ అంగీకరించింది. అక్టోబరు 7 నాటి హమాస్ దాడులలో బందీలను విడుదల చేయడానికి ఒప్పందాన్ని అంగీకరించడం కష్టమైన నిర్ణయమే. కానీ ఇలాంటి సమయంలో తప్పదని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు తన క్యాబినెట్‌తో మంగళవారం రాత్రి జరిగిన సమావేశంలో తెలిపారు.

హమాస్-ఇజ్రాయిల్ మధ్య యుద్ధం మొదలై ఏడు వారాలు దాటింది. ఇప్పటివరకూ గాజాలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మరణించిన వారి సంఖ్య 14వేలకు పైనే ఉంది. ఈ యుద్ధంలో కనీసం 1,200 మందిని చంపి వందల మందిని బందీలుగా పట్టుకోవడంతో యుద్ధం చెలరేగింది. మృతుల్లో ఎక్కువ మంది పౌరులు కాగా, బందీల్లో చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు ఉన్నారు. ఇజ్రాయెల్ గాజాపై వారాల వాయు దాడులతో ప్రతిస్పందించింది. దండయాత్ర ఉత్తర గాజాలో విస్తారమైన విధ్వంసం కలిగించింది. మానవతా సంక్షోభానికి కారణమైంది.

ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్ నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ పాటించనుంది. ఆ సమయంలో గాజాలో సైనిక దాడులను నిలిపివేయనున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కార్యాలయం వెల్లడించింది. అదే సమయంలో హమాస్ తమ వద్ద బందీలుగా ఉన్న 240 మందిలో 50 మందిని విడిచిపెడుతున్నట్లు తెలిపింది. వీరిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులను హమాస్ వదిలేయనున్నట్లు తెలిపారు.

"బందీలను సురక్షితంగా తమ ప్రాంతాలకు తీసుకురావడమే మా లక్ష్యం. ఇందుకోసం తాత్కాలిక కాల్పుల విరమణ చేపట్టేందుకు హమాస్ ఒప్పందానికి ప్రభుత్వం అంగీకరించిందని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది.

ఒప్పందంలో 30 మంది పిల్లలు, 20 మంది మహిళలను విడుదల చేస్తారని అన్నారు. గత నెలలో అపహరించిన 240 మంది బందీలలో





210 మంది తమ వద్ద ఉన్నారని హమాస్ తెలిపిందిబీ దాదాపు 40 మంది పిల్లలు బందీలుగా ఉన్నారు , వారందరినీ హమాస్ పట్టుకోలేదు. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ టెర్రర్ గ్రూప్ మిగిలిన చాలా మందిని బందీలుగా ఉంచినట్లు చెబుతున్నారు.

తాజాగా ఖతార్ చేసిన ప్రకటనలో మాత్రం పాలస్తీనా ఖైదీల విడుదల గురించి పేర్కొనడం గమనార్హం. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం ఖరారైనట్లు ఖతార్ విదేశాంగ శాఖ బుధవారం ఉదయం ఓ ప్రకటన విడుదల చేసింది. "ఈజిప్ట్, అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఈ డీల్ కుదిరింది. కాల్పుల విరమణ ఎప్పుడు మొదలవుతుందన్న దానిపై వచ్చే 24 గంటల్లో ప్రకటన వెలువడుతుంది. అప్పటి నుంచి నాలుగు రోజుల పాటు ఈ కాల్పుల విరమణ అమల్లో ఉంటుంది. ఒప్పందంలో భాగంగా హమాస్ తమ వద్ద బందీలుగా ఉన్నవారిలో 50 మంది మహిళలు, చిన్నారులను విడిచిపెడుతుంది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదల చేస్తుంది" అని ఖతార్ తమ ప్రకటనలో పేర్కొంది.

## ప్రజలు చనిపోవడమే మంచిది.. కోవిడ్ లాక్‌డౌన్‌పై రిషి సునాక్ వివాదస్పద వ్యాఖ్య

బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ గతంలో చేసిన వ్యాఖ్యలు బయటికి రావడం తీవ్ర సంచలనంగా మారింది. కోవిడ్ వైరస్ వ్యాప్తి చెందుతున్న వేళ.. లాక్‌డౌన్ విధించడం కంటే వైరస్ కారణంగా ప్రజలు చనిపోవడమే మంచిదని.. రిషి సునాక్ అన్నట్లు తాజాగా మీడియా కథనాలు వెలువడటం పెను దుమారాన్ని రేపుతోంది.

బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన భారత సంతతికి చెందిన రిషి సునాక్.. అప్పటి నుంచి తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు, చేస్తున్న వ్యాఖ్యలపై ప్రతిపక్షాల నుంచే కాకుండా సొంత పార్టీ నేతల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటున్నారు. ఈ క్రమంలోనే 2019లో వెలుగు చూసిన కరోనా మహమ్మారి, దాన్ని అదుపు



చేసేందుకు విధించిన లాక్‌డౌన్ గురించి.. ఆ సమయంలో రిషి సునాక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం బయటికి రావడం పెను దుమారానికి కారణం అయింది. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం బ్రిటన్‌లో తీవ్ర విమర్శలకు దారి తీసింది. బ్రిటన్ ప్రధాని రిషి సునక్ చేసిన ప్రకటన బ్రిటన్ అంతటా దుమారం రేపింది. కరోనావైరస్ మహమ్మారి సమయంలో ప్రభుత్వం రెండవ లాక్‌డౌన్ విధించడం కంటే 'లాక్‌డౌన్ కంటే కొంతమందిని చనిపోవడానికి అనుమతించడం మంచిది' అని అన్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. కోవిడ్-19 సమయంలో మాజీ ప్రధాని జాన్సన్ అత్యంత సీనియర్ సలహాదారు డొమినిక్ కమ్మింగ్స్ ఈ విషయాన్ని పేర్కొన్నారు. మాజీ చీఫ్ సైంటిఫిక్ అడ్వైజర్, పాట్రిక్ వాలెన్స్ చేసిన డైరీ ఎంట్రీ ప్రకారం, కమ్మింగ్స్ జాతీయ లాక్‌డౌన్ విధించాలా వద్దా అనే దానిపై జరిగిన సమావేశంలో ఈ ప్రకటన చేసినట్లు వార్తా సంస్థ రాయిటర్స్ నివేదిక తెలిపింది. డొమినిక్ కమిన్స్‌ను ఉటంకిస్తూ వాలెన్స్ ఈ విషయాలు చెప్పారు. కరోనాపై సమావేశంలో జాతీయ లాక్‌డౌన్ విధించాలా వద్దా అని కమ్మిన్స్ అడిగినప్పుడు, లాక్‌డౌన్ విధించడం కంటే కొంతమందిని చనిపోవడానికి అనుమతించడం మంచిదని సునక్ అన్నారు.

## మెక్సికో రోడ్డు ప్రమాదం..

**- 5 మంది మృతి, 56 మంది గాయాలు**



మెక్సికోలోని గల్ఫ్ కోస్ట్ స్టేట్ వెరాక్రూజ్‌లో టూర్ బస్సు హైవేపై నుంచి దూసుకెళ్లిన ఘటనలో కనీసం ఐదుగురు మృతి చెందగా, 56 మంది గాయపడినట్లు అధికారులు ధృవీకరించారు.

రాష్ట్ర సివిల్ ప్రొటెక్షన్ సెక్రటేరియట్ ప్రకారం, మంగళవారం డబుల్ డెక్కర్ బస్సు ఒక స్తంభాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించిందని జరిగిందని అన్నారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పలు రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## ఉత్తర జాంబియాలో అక్రమ మైనింగ్ దాడిలో 33 మంది అరెస్టు

ఉత్తర జాంబియాలోని ఎంపికా జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై జరిపిన దాడిలో కనీసం 33 మందిని జాయింట్ సెక్యూరిటీ ఏజెన్సీలు అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు.

పోలీసు, ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమీషన్ అధికారులు ఆదివారం, మంగళవారం మధ్య సంయుక్త ఆపరేషన్ నిర్వహించారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను ఆపడానికి, అక్రమ వలసదారులను పట్టుకోవడానికి ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసుల ఉనికికి వ్యతిరేకంగా తిరుగుబాటుకు ప్రయత్నించినందున అక్రమంగా మైనింగ్ చేస్తు వికృతంగా మారారని జాంబియా పోలీసు అధికార ప్రతినిధి రే హమూంగా ఒక ప్రకటనలో తెలిపారు. జాయింట్ ఆపరేషన్ సమయంలో అరెస్టయిన వారిలో ముగ్గురు అక్రమ వలసదారులు ఉన్నారని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం, గాయాలు లేదా పోలీసు సామగ్రికి నష్టం జరగలేదని, ఒక అక్రమ మైనర్ నుండి 150 పేలుడు పదార్థాలు, 23 పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని పోలీసు ప్రతినిధి తెలిపారు.


**భారత దౌత్య కార్యాలయంపై దాడి..**

## పంజాబ్, హరియాణాల్లో ఎన్‌ఐఏ సోదాలు

అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై జరిపిన దాడులకు సంబంధించి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA) పంజాబ్, హర్యానాలోని 14 ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఎన్ఐఏ అధికార ప్రతినిధి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది మార్చి 19, జూలై 2న విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలపై జరిగిన దాడులకు సంబంధించి నమోదైన కేసుల విచారణలో భాగంగా పంజాబ్‌లోని మోగా, జలంధర్, లూథియానా, గురుదాస్‌పూర్, మొహాలి, పాటియాలాతోపాటు హరియాణాలోని కురుక్షేత్ర, యమునానగర్‌లో సోదాలు చేపట్టినట్లు తెలిపింది. ఈ సోదాల్లో... భారత దౌత్య కార్యాలయంపై దాడి వెనకున్న నిందితుల వివరాలతోపాటు, ముఖ్యమైన డిజిటల్ డేటా, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఐఏ వెల్లడించింది. దాడి వెనకున్న నిందితులను గుర్తించి, విచారించడంతోపాటు, విదేశాల్లో భారత వ్యతిరేక కార్యకలాపాలకు




పాల్పడుతున్న వారికి గట్టి హెచ్చరికలు పంపాలనే ఉద్దేశంతో ఎన్ఐఏ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఇప్పటికే ఎన్ఐఏ బృందం ఈ ఏడాది ఆగస్టులో శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత దౌత్య కార్యాలయానికి వెళ్లింది. అక్కడ దాడికి పాల్పడిన వ్యక్తుల, సంస్థల వివరాలకు సంబంధించి కీలక సమాచారం సేకరించింది. ఈ ఏడాది మార్చి, జులై నెలల్లో భారత్‌కు వ్యతిరేకంగా అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో, బ్రిటన్ రాజధాని లండన్‌లోని భారత దౌత్య కార్యాలయాలపై ఖలిస్థానీ ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలపైఅప్పట్లో ఢిల్లీ పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు విచారణను ఎన్ఐఏ చేపట్టింది. ఇందులో భాగంగా గత ఆరు నెలలుగా పంజాబ్ హరియాణాల్లో పలు చోట్ల వరుస దాడులు చేస్తోంది. ఈ క్రమంలోనే కెనడాలో ఉంటున్న నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ ఆస్తులను ఎన్ఐఏ సెప్టెంబరులో జప్తు చేశారు.


WHY AP HATES JAGAN
ఏపీలో
రోడ్డెక్కిన కాంట్రాక్టర్లు
• నాలుగున్నరేళ్లుగా బిల్లులు చెల్లించని పిచ్చి జగన్ ప్రభుత్వం
• తమకు రావలిసిన డబ్బులు రాక ఆత్మహత్యలు పాల్పడుతున్న కాంట్రాక్టర్లు
పిచ్చి జగన్ ప్రభుత్వంపై
యుద్ధం ప్రకటించిన కాంట్రాక్టర్లు
iTDP